# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 26, అక్టోబర్ 2024 | 16 పేజీలు


## క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ప్రభాతవార్త: కలెక్టరేట్ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఆవరణంలో క్యాంటీన్ నిర్మాణ పనుల్ని అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

2లో...

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**జిల్లా సందీప్ కుమార్ ఝ**



2లో...

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: జిల్లాలోని పిహెచ్‌సీల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై సమీక్ష సమావేశం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 13 పిహెచ్‌సీలు వాటి పరిధిలో గల సమస్యలు అవసరమైన మౌలిక వసతులు మరమత్తులు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు ఔట్ పేషేంట్ వివరాలు అధికారులకు సూచనలు అదేశాలు జారీ చేశారు. పిహెచ్‌సీలలో అవసరమైన మౌలిక వసతుల వైద్య పరికరాలు పర్నిచర్ పవర్ బ్యాక్ ఆప్ యుపీఎస్ ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని క్రమ పద్ధతి ప్రకారం మంజురు చేయడం జరుగుతుందని అన్నారు .

## డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

2లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : డిసెంబర్‌లోగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున నూకపల్లిలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణంలో **32.36** కోట్లతో జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజీ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, రోడ్డు పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సాంకేతికత ఆధారంగా కొనుగోళ్లు

2 లో..



**33 రకాల వంగడాలకు బోనస్**

**యంత్రంతో సన్నరకం ధాన్యం గుర్తింపు**

**ధాన్యం సంచులపై కోడ్ తీసుకోనున్న రైతుల ఐరిస్**

**ప్రారంభిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు**


**సన్న, దొడ్డురకం ధాన్యానికి వేరువేరుగా కేంద్రాలు**

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త, : సాంకేతిక ఆధారంగా సన్న ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ సారి వానాకాలం సీజన్లో సన్నరకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు. ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయి ధాన్యాన్ని కేంద్రాలకు తరలిస్తున్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వము **500** రూపాయల బోనస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సన్న రకం ధాన్యాన్ని గుర్తించేందుకు ఒక్కొక్క కొనుగోలు కేంద్రానికి గ్రైన్ కాలిపర్ యంత్రాన్ని కేటాయిస్తున్నారు.

## స్థానిక సంస్థల్లో వెనుకబాటు తనంపై ప్రజాభిప్రాయ సేకరణ

2 లో..

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నవంబర్ **1**న స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రైనేజీ ట్యాంకుల నిర్మాణం, నీటి వసతి,విద్యుత్ సౌకర్యం, ట్యాంకుల నిర్మాణం,నీటి వసతి, విద్యుత్ సౌకర్యం,రోడ్డు పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతతో కూడిన పనులు చేయాలని, అదే విధంగా అదికారులు క్యూబింగ్ చేయాలని సూచించారు. అధిక లేబర్‌ను సమకూర్చుకుని డిసెంబర్ నెల వరకు అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఈఈపిఆర్ రెహమాన్, అశోక్‌రెడ్డి, హౌజింగ్,డిఫై ఈఈ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తహశీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణానికి దారేది..?







అధ్వానంగా మారిన రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ద్వారము

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలం సెంటినరి కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోనికి పోవడానికి వీలులేకుండా బురదమయంగా మారిన ద్వారము. ఈ మధ్య కురిసిన కొద్దిపాటి వర్షాలకే క్రీడా ప్రాంగణంలో అక్కడక్కడ బురద దర్శనమిస్తోంది. సింగరేణి ప్రాంతమైన సెంటినరికాలనీ లో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత ప్రాంతాల యువతీ, యువకుల కోసం సింగరేణి సంస్థ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసింది.ఈ క్రీడా ప్రాంగణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వాకింగ్, రన్నింగ్, పోలీస్, ఆర్మీ లాంటి పలు ఉద్యోగాల కోసం యువత శిక్షణ తీసుకుంటారు.వర్షాలు పడినప్పుడల్లా క్రీడా ప్రాంగణం లో బురద ఏర్పడడంతో వ్యాయామం చేసేవారికి గ్రౌండ్ లోకి వెళ్ళకుండా బురద అడ్డుపడుతుంది.సింగరేణి అధికారులు మాత్రం పట్టించుకున్న పాపానపోలేదు. యువత, మహిళలు,వృద్ధులు వాకింగ్ చేసే వాకర్స్ కూడా వాకింగ్ ట్రాక్ అక్కడక్కడ బురద ఉండడంతో నిరాశకు గురవుతున్నారు.ఇప్పటికైన సింగరేణి అధికారులు స్పందించి రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో బురద లేకుండా చదును చేయాలని, వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని కార్మికులు,క్రీడా కారులు,యువత,పరిసర ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మోడల్ స్కూల్ విద్యార్థులకు మిషన్ పరివర్తన్‌పై అవగాహన




**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్లో శుక్రవారం రోజున సే, నో, టు, డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, మంచి ఆరోగ్యవంతులుగా తయారు కావాలని, చిన్న తనంలో డ్రగ్స్‌కు బానిసలై జీవితాలను చిన్నా భిన్నం చేసుకోవద్దని, డ్రగ్స్ సమాచారం ఏదైనా మీ దృష్టికి వచ్చినట్లు అయితే వెంటనే తమ శాఖకు తెలియజేయాలని ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ భారతి వివరించారు. అనంతరం పాఠశాలలో కమ్యూనిటీ క్లబ్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు సే, నో, టు, డ్రగ్స్ కార్యక్రమాలను ఈ సందర్భంగా నిర్వహించారు. విద్యార్థులచే నషాముక్తి భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్, బాలల హక్కుల అధికారి రమేష్, కమ్యూనిటీ లీడర్, నశాముక్త భారత్ అధికారి మాలతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికత ఆధారంగా కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ యంత్రం సహాయంతో సన్నధాన్యాన్ని గుర్తిస్తారు. ముందుగా గ్రెన్ కాలిపర్ యంత్రంతో ధాన్యపు గింజ పొడవు, వెడల్పు కొలుస్తారు. పొడవు ఆరు మిల్లీమీటర్లకంటే తక్కువ వెడల్పు రెండు మిల్లీమీటర్లకంటే తక్కువగా ఉండాలని ప్రమాణాలు నిర్దేశించారు. ఈ యంత్రాల నిర్వహణకు, ఎలా ఉపయోగించాలో అవగాహన కల్పించారు. అవగాహన ఉన్నప్పుడే యంత్రాలను వినియోగించి సన్న రకం ధాన్యాన్ని గుర్తించే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో సమస్యలు ఉత్పన్నం కానున్నాయి. యంత్ర పరికరాలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. వరికోతలు ముమ్మరం కావడం ధాన్యాన్ని కేంద్రాలను తరలిస్తున్న నేపథ్యంలో యంత్రాలను అందుబాటులో ఉంచారు. ఈ పరికరాల వినియోగంతో ధాన్యం తేమ, తాలు, గింజల పరిమాణము తదితరా అంశాలను తెలుసుకోవచ్చు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఒక్కొక్క ధాన్యం కొనుగోలు కేంద్రానికి రెండు ప్యాడి హస్కల్ యంత్రాలను అంజేయనున్నారు. పిడికెడు ధాన్యాన్ని ఈ యంత్రంలో పోసి తిప్పితే పొట్టు ఊడిపోయి బియ్యం గింజలు బయటకు వస్తాయి. బయటికి వచ్చిన బియ్యం గింజలను గ్రెన్ కాలిపర్ యంత్రంలో పోసి సన్నరకం బియ్యం అవునా కాదా తెలుసుకోవచ్చు. ధాన్యం సంచులపై కొనుగోలు కేంద్రం కోడ్, ధాన్యం రకం వివరాలు నమోదు చేస్తారు. సన్నరకం అయితే ఎరుపు రంగుతో కొనుగోలు కేంద్రం నెంబర్ ధాన్యం రకం వద్ద ఎస్ అని రాస్తారు. దొడ్డు రకం సంచులపై ఆకుపచ్చ రంగుతో కొనుగోలు కేంద్రం నెంబరు ధాన్యం రకంవద్ద డి అని రాస్తారు. సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించాలి. గ్రామాల్లో మధ్య దళారీల బెడదను నివారించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. దళారిల నుండి రైతులను కాపాడేందుకు ఐరిస్ విధానము అమలు చేయనున్నారు. ఈ మేరకు ఐరిస్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. గతంలో దానికంటే భిన్నంగా ఈ సారి ముందుగా రైతు వివరాలు నమోదు చేసుకొని ఓటిపి పంపి విక్రయ సమయంలో సంబంధిత రైతు ఐరిష్ తీసుకుంటారు. సన్నరకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తున్న నేపథ్యంలో 33 రకాల సన్నరకం వంగడాలు వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం నిర్ణయించిన 33 రకాల సన్న రకం వంగడాలకు మంత్రమే 500 రూపాయల బోనస్ ఇవ్వనున్నారు. సదరు సన్న రకం వంగడాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు. సాంబ మసూరి (బిపిటి 5204) వరంగల్ వరి 1119, జగిత్యాల సన్నాల్లు (జేబిఎల్ 1798), హెచ్ఎంటి సోనా తదితర వంగడాలకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. సన్న రకం ధాన్యం కొనుగోలుకు బోనస్ ప్రకటించిన నేపథ్యంలో ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు పకడ్బంది చర్యలు చేపట్టారు. అందుకే వేరు వేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ధాన్యం సంచులపై కూడా కోడ్ నెంబర్లు వేస్తున్నారు. ఈ సారి సన్న రకాన్ని గుర్తించేందుకు సాంకేతికతను ప్రవేశపెట్టడంతోఎక్కడ సమస్యలు వచ్చే అవకాశం ఉండదు. ధాన్యాన్ని కొనుగోలు చేసుకున్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో పైకాన్ని జమ చేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. నేరుగా రైతుల ఖాతాలోనే పైకము జమ అవుతుంది. దళారీలను నమ్మి మోసపోవద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలకే ధాన్యాన్ని తరలించాలని రైతులను చైతన్య పరుస్తున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



మొదటి పేజీ తరువాయి...

పిహెచ్‌సిలలో అవసరమైన మౌలిక వసతుల వైద్య పరికరాలు పర్నిచర్ పవర్ బ్యాక్ ఆప్ యుపిఎస్ ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని క్రమ పద్ధతి ప్రకారం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు .ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీల గుర్తింపు ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ 100శాతం జరగాలని గర్భిణీ మహిళలు తప్పనిసరిగా టీకాలు తీసుకునేల చూడాలని అన్నారు.మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం కిందం పిల్లలకు పూర్తి స్థాయి టీకాల వ్యాక్సినేషన్ పూర్తి కావాలని అన్నారు. పిహెచ్‌సిలు సబ్ సెంటర్ల పరిధిలో ఔట్ పేషంట్ సంఖ్య పెంచాలిన పెద్ద లింగపూర్ మరియు చందుర్తి పిహెచ్ భవనాలను త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు.జిల్లాలో కేంద్రంలో ఉన్న డయాగ్నస్టిక్ హబ్ వినియోగించుకోవాలని రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు డయాగ్నస్టిక్ హబ్ ద్వారా చేయాలని కలెక్టర్ సూచించారు. డెంగ్యూ మలేరియా మొదలగు నిర్ధాణ పరీక్షలను అవసరమైన రోగులకు ఉచితంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వ్యాక్సిన్ భద్రత అంశంలో నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని తెలిపారు.ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వసంత రావు, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్ ఏర్పాటుకు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి...



గురువారం కలెక్టర్ ఆవరణలో క్యాంటీన్ నిర్మాణ పనుల్ని అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చయాలన్నారు. ఈ సందర్భంగా క్యాంటీన్లో పూర్తిచేసిన ప్లాస్టరింగ్ పనులు పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పెయింటింగ్ పనుల్ని త్వరిగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పెయింటింగ్ ఆకరషనీయంగా ఉండాలని అన్నారు.

### స్థానిక సంస్థల్లో వెనుకబాటు తనంపై

# ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం ప్రభావాన్ని సమకాలిన, సున్నమైన అనుభ పూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బిసి కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 1న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.




ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, కుల సంఘాలు, సంచాల జాతుల ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతీ ఒక్కరూ తమ అభిప్రాయాలను, అభ్యర్థలను రాతపూర్వకంగా వెరిఫికేషన్ అఫ్‌డేవిడ్‌తోపాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈకో వ్యాన్, స్కూటీ ఢీ...

## - ఇద్దరికీ తీవ్ర గాయాలు, పరిస్థితి విషమం

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల, రామచంద్రాపూర్ శివారులో ఇస్కాన్ టెంపుకు సంబంధించిన ఈవో వ్యాన్ సిరిసిల్ల వైపు వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టింది. స్కూటీపై ఉన్న సంజీవ్, రమేష్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిద్దరూ సిరిసిల్లలోని ఓ ట్రాన్స్ పోర్టు కంపెనీలో డ్రైవర్లుగా పని చేస్తున్నారు. విధులు ముగించుకొని నరసింహులపల్లెకు చెందిన సంజీవ్, దుద్దెడకు చెందిన రమేష్ ఇద్దరు స్కూటీపై సిరిసిల్ల నుంచి వారి గ్రామాలకు వెళ్తుండగా, జిల్లెల్ల, రామచంద్రాపూర్ శివారు వద్ద ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన ఈకో వ్యాన్ ఎదురుగా వచ్చి ఢీకొట్టి సుమారు 20 మీటర్ల మేరకు లాక్కెళ్లింది. దీంతో ఇరువురికకి తీవ్ర గాయాలు అవడంతో స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మానవత్వం చాటుకున్న కెటిఆర్**

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని దవాఖానాకు తరలించిన కెటిఆర్ తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల, రామచంద్రాపూర్ గ్రామాల శివారులో ఈకో వ్యాన్, స్కూటీని ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వీరిని రామచంద్రపురం వాసులుగా గుర్తించారు. అదే సమయంలో సిరిసిల్ల పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని హైదరాబాద్‌కు బయలు దేరుతూ రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలం వద్ద ఎమ్మెల్యే కెటిఆర్ తన కాన్వాయిని ఆపి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, క్షతగాత్రులను మూడు అంబులెన్స్‌లలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు.





# రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ శివారులో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇరువురి మృతి చెందినట్లు మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. వెల్లుల్లకు చెందిన దగ్గుల స్వామి (48) వెల్లుల్ల నుండి మెట్‌పల్లి వైపు వెళ్తుండగా.. బండలింగాపూర్‌కు చెందిన పోతుగంటి శ్రీనివాస్ (50) లింగాపూర్ వైపు వెళ్తుండగా ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనగా.. శ్రీనివాస్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందగా, స్వామిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ అసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రిక్రి తరలించినట్లు సీఐ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాద హెచ్చరిక సూచిక బోర్డులు పెట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# కాంగ్రెస్ నాయకుడి హత్య కేసులో నిందితుడి అరెస్టు రిమాండ్‌కు తరలింపు

## పాత కక్షలే హత్యకు కారణం

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మారు గంగారెడ్డి హత్య కేసులో నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఎంపిటిసి సభ్యుడు మారు గంగారెడ్డి(58)ని నిందితుడు బత్తిని సంతోష్ అత్యంత దారుణంగా హత్య చేశాడని తెలిపారు. ఈనెల 22న ఉదయం మృతుడు మారు గంగారెడ్డి గ్రామంలోని ఒక హోటల్లో టీ తాగి ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ వెనుక నుండి కారుతో ఢీ కొట్టి ఆయన కింద పడిపోగానే తన వెంట తీసుకొచ్చిన కత్తితో విచక్షణారహితంగా కడుపు,మెడపై గాయపరిచిన గంగారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. నిందితుడు సంతోష్‌కు,మృతుడు గంగారెడ్డికి గత రెండు సంవత్సరాలుగా వ్యక్తిగతంగా గొడవలు ఉన్నాయని తెలిపారు. సంతోష్ తండ్రి లచ్చయ్యకు అతని తమ్ముడికి మధ్య భూమి తగాదాల్లో సంతోష్ కుటుంబానికి వ్యతిరేకంగా గంగారెడ్డి వ్యవహరించాడని,అదే విధంగా గతంలో సంతోష్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కాగా ఈ కేసు పెట్టడానికి కారణం గంగారెడ్డి అని భావించిన సంతోష్ అతనిపై కక్ష తీర్చుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ హత్య చేశాడని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కేసు విచారణ చివరి దశలో ఉండగా ఈ కేసు విషయంలో రాజీ కుదుర్చేందుకు తనకు సహకరించాలని గంగారెడ్డిని నిందితుడు సంతోష్ కోరగా ఆయన నిరాకరించాడమే కాకుండా తనను అవమానించాడనే విషయాన్ని సంతోష్ మనస్సులో పెట్టుకొని పథకం ప్రకారమే ఒక కారును అద్దెకు తీసుకొని కాపు కాచి గంగారెడ్డిని హత్య చేశాడని వివరించారు. మృతుడి భార్య మారు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా శనివారం నిందితుడు సంతోష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. హత్య వెనుక ఇంకా ఎవరైనా వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.

# కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని 44 మంది లబ్ధిదారులకు 44 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సాయిబాబా,తహశీల్దార్ వారందన్,మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ భీమ సంతోష్,పురపాటి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు,నాయకులు సరసాని తిరుపతిరెడ్డి,రాపల్లె గంగన్న,పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:*

ముదిరాజులు రాజకీయంగా చైతన్యవంతులై ఎదగాలని కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని



తిమ్మాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముదిరాజ్ సంఘం కంపౌండ్ వాల్ నిర్మాణానికి టీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్‌రెడ్డి నిధులు 3 లక్షల రూపాయలు మంజూరు కాగా, ప్రొసీడింగ్ పత్రాన్ని ముదిరాజ్ కుల సంఘ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దశరథరెడ్డి, గోపిడి లక్పతి రెడ్డి, జెడి సుమన్, కట్ట ఆంజనేయులు, ముక్కెర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డీఐఈఓ వెంకటేశ్వర్లు

*మల్లాపూర్, ప్రభాతవార్త:*

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా క్లాస్ రూమ్‌లను తనిఖీ చేస్తూ పిల్లలతో మాట్లాడారు. కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ స్కిల్స్ గురించి వివరించారు. భవిష్యత్తులో మీకు ఏ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యగం సాధించాలన్నారు. మీకు కమ్యూనికేషన్స్ స్కిల్స్ తప్పనిసరి ఉండాలని తెలిపారు. అదే విధంగా కళాశాలకు రెగ్యూలర్‌గా వచ్చి మీ ఉత్తీర్ణత శాతాన్ని కాలేజీ యొక్క ఉత్తీర్ణ శాతాన్ని పెంచాలని అన్నారు. అనంతరం కళాశాల సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా ఈ విద్యా సంవత్సరం సిలబస్ తొందరగా పూర్తి చేసి, ప్రాక్టికల్స్ వీలైనంత తొందరలగా పూర్తి చేయాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బండి సత్యనారాయణ, అధ్యాపకులు నంచర్ల రాజేష్, పి. మహేష్, సంతోష్, ఏ. శ్రీనివాస్, నరేష్, రాజేందర్, రజిత, రాజ్యశ్రీలు పాల్గొన్నారు.

# హైదర్‌పల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

*జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :*

పశువైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఉచిత కార్య క్రమం జరుగుతుంది. జగిత్యాల మండలం హైదర్‌పల్లి గ్రామంలో శుక్రవారం 9 ఆవులకు 106 గేదెలకు గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మ జీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరం నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారడం మేతమేయలేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని పాడి రైతులకు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ పోరండ్ల వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి,సహాయకులు ప్రసాద్,ఆఫీస్ సబార్డినేట్ అనిత,పంచాయతీ సెక్రెటరీ కె.శంకర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

రాయికల్, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మల్లాపూర్ మండల వ్యవసాయ కమిటీ ప్రమాణీ స్వీకార మహోత్సవానికి హాజరై రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడం కోసం గత పది సంవత్సరాలుగా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఆలయ కమిటీ, ఇందిరమ్మ కమిటీలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించి



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతిపాదించారని, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మరో ప్రతిపాదనలతో మార్పులు చేసి బీఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలను చేరాచ్చరని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత మంత్రులు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతానన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మణ్‌కు మార్‌ను ఘనంగా సన్మానించారు. పట్టణాధ్యక్షుడు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి, కార్యదర్శి మహేందర్‌గౌడ్, నాయకులు మహిపాల్, నర్సయ్య, భూమారెడ్డి, దివాకర్‌రెడ్డి, గంగాదర్, మున్నా, షకీర్, శ్రీకాంత్, నరేష్, ఇంతియాజ్, రాకేష్, ఆంజనేయులు, రాజేష్, గంగారెడ్డి, నర్సింహారెడ్డి, ఆనందం, రాజీవ్, శివ, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ

రాయికల్, ప్రభాతవార్త



ఇంటర్ విద్యా పరిపాలనలో భాగంగా జగిత్యాల జిల్లా డీఐఈఓ డాక్టర్ వెంకటేశ్వర్లు శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులతో బోధనా తరగతులను పరిశీలించి విద్యార్థులకు బోధనా అభ్యసన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లల్ని మందలించి కారణం తెలుసుకొని అధ్యాపకులకు తగు సూచనలిచ్చారు. కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ ఎస్.రాజేంద్రప్రసాద్ బహుకరించిన డిజిటల్ సౌండ్ సిస్టమ్‌ను డీఐఈఓ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపన్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలు కోరేది కాంగ్రెస్

పాలకుర్తి, ప్రభాత వార్త:

ఆరుగాలం పండించే రైతులు మేలు కోరేదే కాంగ్రెస్ పార్టీ అని రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జయ్యారం, పుట్నూరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వమని అన్నారు. రైతులకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఆలోచనతో తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సన్న బియ్యం కు రూ. 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంగా ఇలాంటి అవకతవకలు జరిగిన సహించేంది లేదని, ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తక్షణం తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. రైతులకు నష్టం జరిగే విధంగా ఎవరు వ్యవహరించిన కఠినమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని, వారిని మార్చి మరోకరిని నియమించడం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సంబంధించిన అన్ని వాగ్ధానాలను తమ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. ధాన్యం అమ్మిన తర్వాత రెండుమూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి మనాలి తో పాటు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్, కన్నాల మార్కెట్ కమిటి చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, నాయకులు పాత రవీందర్, గంగాధర రమేష్, మల్లెత్తుల శ్రీనివాస్, గాలిపల్లి తిరుపతి, పరిషవేణి శ్రీనివాస్, తహశీల్ధార్ జ్యోతి, ఎంపిడివో శశికళ తదితర నాయకులు పాల్గొన్నారు.



# పేద ప్రజల కండ్లలో ఆనంద చూడడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ. 5వందల బోనస్

మేడిపల్లి, ప్రభాతవార్త



పేద ప్రజల కండ్లలో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో అర్హులైన 80మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఎరువుల గోదాంను, వల్లంపల్లి గ్రామంలో ఎరువుల గోదాం, బీమారం మండలంలో గోవిందారాం గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ దళారీ వ్యవస్థకు స్వస్తి పలికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వైఎస్ హయంలో కొనుగోలు నిర్వాహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు ఉచిత విద్యుత్ ఫైల్‌పై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. రైతులకు మేలు కలిగే కార్యక్రమాలు చేపడుతామని, రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌జరావు ప్రకటన చేశారన్నారు. గతంలో లాగా రాళ్లు, రప్పలకు, గుట్టలకు కొండలకు ఇవ్వకుండా నిజమైన రైతులకు ఇస్తామని తెలిపారు. రుణమాఫీలో భాగంగా సుమారు 18వేల కోట్ల రూపాయలను రూ.22లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని, సాంకేతిక సమస్యల వల్ల కొందరు రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు పోతున్నామని, ఇటీవల కొండాపూర్ గ్రామంలో శ్రీసీతారామస్వామి ఆలయ ఆవరణలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 88లక్షలు మంజూరీ చేశామన్నారు. వేములవాడ నియోజకవర్గంతో పాటూ మేడిపల్లి మండలాన్ని సైతం అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. అనంతరం గోవిందారాం గ్రామంలో ఒడ్డెర కాలనీలో పలు ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు అనేకమైన హామీలు ఇచ్చి నేడు ఆ హామీలను మరిచాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని బోయినిపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అనుముల భాస్కర్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇస్తామని చెప్పి దానిని ఎత్తివేయడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# యువకుల రక్తదానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణానికి చెందిన పోతుగంటి కృష్ణయ్యగౌడ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ కరీంనగర్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో చేరారు. ఆయనను పరీక్షించిన వైద్యులు గుండె ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని, 4యూనిట్ల రక్తం అవసరమని తెలిపారు. విషయం తెలిసిన కోరుట్ల యువకులు సతీష్, జగన్, లవకుమార్, రాజేందర్‌లు కరీంనగర్ వెళ్లి ఎంజీఆర్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను రోగి బంధువులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

# స్వర్ణ ఔషదం పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని దేవా ఆయుర్వేద ఆస్పత్రి, కోరుట్ల మెడికల్ అండ్ ఆయుర్వేదిక్ స్టోర్స్‌లో స్వర్ణ ప్రాషణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద నిపుణుల ప్రభాకర్ మాట్లాడుతూ దాదాపు ఏడు నెలలుగా పిల్లలు ఈ స్వర్ణ ప్రాషణ ఔషదాన్ని తీసుకుంటున్నారన్నారు. పిల్లల్లో చాలా మంచి ఫలితాలు వస్తున్నాయని, తరుచూ వచ్చే జలుబు, దగ్గు, ఇతర సీజనల్ వ్యాధులు ఎక్కువగా రావడం లేదని, పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరిగిందన్నారు. పిల్లల మానసిక ఎదుగుదలలో కూడా మంచి ఫలితాలు వస్తున్నాయని, ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుదల, జీర్ణ సంబంధిత విషయాల్లో మంచి మెరుగైన ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ ఔషదాన్ని ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున వేస్తామని, పిల్లలకు స్వర్ణ ఔషదం పంపిణీ చేశారు. ప్రతి నెల క్రమం తప్పకుండా 30నెలలు తీసుకున్నట్లైతే పిల్లల్లో అదుభ్తమైన ఫలితాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియే థెరఫీ నిపుణులు గంప లక్ష్మీ, నరేష్, వ్యవస్థాపకులు గంప నరేష్, గంగా సాయాబు, రజిత, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న అబ్దుల్ ఖాదర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఖాదర్ 2000 సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్‌గా ఎన్నికై 23సంవత్సరాలు హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తూ 2009లో సేవా పథకం, 2023ఉత్తమ సేవా పథకం పొందారు. పదోన్నతి పొందిన ఖాదర్‌ను ఎఎంసీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, నాయకులు ముస్బిత్, నజ్జు, ఖదీర్, వాజిద్, అలీం, ఆదిల్, ఫాకత్ ఖురైసీ, శారు తదితరులు సన్మానించారు.

# గల్ఫ్ మృతులకు ఆపన్న హస్తం

**రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్‌గ్రేషియా కోసం జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకోవాలి**

**విదేశాల్లో 28 మంది జగిత్యాల జిల్లా వాసులు మృతి చెందినట్లు సమాచారం**

**జగిత్యాల జిల్లాకు రూ.1 కోటి 40 లక్షలు కేటాయించిన ప్రభుత్వం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గల్ఫ్ మృతులకు సహాయం చేయడంలో భాగంగా మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికసాయం చేయడానికి జిల్లాకు డబ్బులు కేటాయించడంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి మృతుల స్వగ్రామాలకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించిన డేటా ప్రకారం గల్ఫ్ తదితర దేశాలలో 2023 డిసెంబర్ 7 నుంచి ఇప్పటి వరకు 28 మంది జగిత్యాల జిల్లా వాసులు మృతి చెందినట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉన్నదని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడర్ డా.బిఎం వినోద్ కుమార్,కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డిలు తెలిపారు.స్వంత అంబులెన్స్ ఏర్పాటు చేసుకున్న వారి వివరాలు,విదేశాలలో అంత్యక్రియలు నిర్వహించిన వారి వివరాలు తెలియాల్సి ఉందని వారు అన్నారు.గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది.మృత ధన సహాయం చెల్లింపు కోసం జగిత్యాల జిల్లాకు రూ.1 కోటి 40 లక్షలు కేటాయిస్తూ ప్రభుత్వం ఈనెల 21న ఉత్తర్వులు జారీ చేసింది.గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యులు ఎక్స్‌గ్రేషియా కోసం జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు చేసుకోవాలని వినోద్‌కుమార్,మంద భీంరెడ్డిలు కోరారు.గల్ఫ్ దేశాలలో చనిపోయిన తెలంగాణ ప్రవాసీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కోసం ప్రభుత్వం సెప్టెంబర్ 16నర జారీ చేసిన జీవో నెంబర్ 205కు కొనసాగింపుగా అక్టోబర్ 7న విడుదల చేసిన మార్గదర్శకాల జీవో నెంబర్ 216 ప్రకారం నిబంధనలు అర్హత ప్రమాణాలు ఈ విధంగా ఉన్నాయి.ఆరు అరబ్ గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్,ఓమాన్,ఖతార్,సౌదీ అరేబియా,యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో సహా ఇరాక్‌లో మరణించిన కార్మికులు అర్హులు.మరణానికి కారణం ఏదైనా సహజ,ప్రమాద,బలవన్మరణం వర్తిస్తుంది.మరణించిన గల్ఫ్ ఉద్యోగి జీవిత భాగస్వామి,పిల్లలు,తల్లిదండ్రులు ప్రాధాన్యత క్రమంలో ఈ ప్రయోజనం కోసం కుటుంబం సభ్యులుగా పరిగణించబడతారు.వారు తెలంగాణ రాష్ట్ర వాసులై స్థానికత కలిగి ఉండాలి.ఇండియన్ ఎంబసీ జారీ చేసిన మరణ ధృవీకరణ పత్రం రద్దు చేయబడిన పాస్‌పోర్టు,మరణించిన సమయంలో విదేశాలలో ఉద్యోగానికి సంబంధించిన రుజువు వర్క్ వీసా,ఉద్యోగ ఒప్పందం,ఐడీకార్డు,ఆదార్‌కార్డు,రేషన్‌కార్డు దరఖాస్తుల బ్యాంకు ఖాతా వివరాలు జతచేయాలని,విదేశాల్లో మృతి చెందిన తేది లేదా మృతదేహం ఇండియాకు చేరుకున్న తేది నుంచి ఆరు నెలలలోపు జిల్లా కలెక్టర్‌కు ధరఖాస్తు సమర్పించాలని అన్నారు.

మృతధన సహాయ దేశాల పరిధిని విస్తరించాలి

18 ఈసిఆర్ దేశాలలోని బహ్రెయిన్ ,కువైట్,ఓమాన్,ఖతార్,సౌదీ అరేబియా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఇరాక్ ఏడు దేశాలకు వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఈసిఆర్ జాబితాలోని మిగిలిన 11 దేశ్యాలు ఆఫ్ఘనిస్తాన్,జోర్డాన్ ,లెబనాన్ ,లిబియా, మలేసియా,సుడాన్,సైత్ సుడాన్,సిరియా, యెమెన్, ఇండోనేషియా,థాయిలాండ్‌లకు కూడా వర్తింపజేయాలని వీటితో పాటు సింగాపూర్,ఇజ్రాయిల్, కాంబోడియా, రష్యా,ఉక్రేన్,మాల్దీవ్స్ తదితర దేశాలకు కూడా చేర్చాలని గల్ఫ్ జెఎసీ చైర్మన్ గుగ్గిళ్ల రవిగౌడ్,ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మరణించిన సమయంలో విదేశీ ఉద్యోగం చేస్తున్నట్లు రుజువు సమర్పించాలి అనే నిబంధన కొంత ఇబ్బందికరంగా ఉందని,యజమానుల హింసలు భరించలేక పారిపోయిన వారు,పర్మనెంట్ ఉద్యోగం ఇప్పిస్తామని కొందరు ఎజెంట్లు విజిట్ వీసాపై విదేశాలకు తీసుకెళ్లి వదిలేసిన సందర్భంలో ఖల్లివెల్లిగా మారిన వారికి ఈ పథకం వర్తించకపోతే చాలా మందికి అన్యాయం జరుగుతుందని రవిగౌడ్,స్వదేశ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు.పాత వారికి కనీస ఒక లక్ష రూపాయలైనా ఇవ్వాలని సిఎం దయతో ఉదారంగా వ్యవహరించాలని నిబంధనలు సడలించి ఎక్కువ మందికి,ఎక్కువ దేశాల వారికి ప్రయోజనం చేకూరేలా చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పేద ప్రజల కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

**కళ్యాణలక్ష్మి,షాదిముబారక్,సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్**

**సన్నరకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్**

**రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

*భీమారం,ప్రభాతవార్త :*

పేద ప్రజల కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్స్‌లో ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో అర్హులైన 80 మందికి కళ్యాణలక్ష్మి,షాది ముబారక్,రూ.13,34,000 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు అందజేశారు.అనంతరం కొండాపూర్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎరువుల గోదాంను,వల్లంపల్లి గ్రామంలో ఎరువుల గోదాంను,భీమారం మండలం గోవిందారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ దళారీ వ్యవస్థకు స్వస్తి పలకాలని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో కేంద్రాల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పజెప్పడం జరిగిందని అన్నారు.రైతు భరోసా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారని గుర్తు చేశారు.గతంలో లాగా రాళ్లు,రప్పలకు, గుట్టలకు ,కొండలకు ఇవ్వకుండా నిజమైన రైతులకు ఇస్తామని తెలిపారు.రుణమాఫీ సుమారుగా 18 వేల కోట్ల రూపాయలు 22 లక్షల మంది ఖాతాల్లోకి జమ చేశామని తెలిపారు.ఇంకా 31 వేల కోట్ల ద్వారా రుణమాఫీ వర్తింపజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు.ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలు,ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఆర్థిక చేయూత ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.సోనియాగాంధీ మిగులు బడ్జెట్‌గా అప్పగిస్తే కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారని,ఒకరోజుకు సుమారు 181 కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు.గతంలో చేసిన పనులకు ఎంబి రికార్డు అయిన 40 వేల కోట్ల బిల్లులు కూడా ఇవ్వలేదని అన్నారు.కొండాపూర్ గ్రామంలో సీతారామస్వామి ఆలయ ఆవరణలో సిసిరోడ్డు నిర్మాణానికి 83 లక్షలు మంజూరు చేశామని,గోవిందారం గ్రామంలో ఒడ్డెర కాలనీలో పలు ఇండ్లను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మేడిపల్లి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.





## రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ అడ్లూరి

*ధర్మపురి,ప్రభాతవార్త :*

ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు.ఆలయంలో అర్చకులు



శ్రీశారదాంబ శంకరాచార్యులకు నిర్వహించిన అభిషేకంలో లక్ష్మణ్‌కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.సందర్భంగా అర్చకులు వేద పండితులు స్వామివారి శేష వస్త్రంతో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు.

## వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ప్రారంభం

*పెగడపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త :*

మండలంలోని నందగిరి, ఐత్‌పల్లి, నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాలలో నందగిరి సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను నందగిరి సహకార సంఘం అధ్యక్షులు కర్ర భాస్కర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కోనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ



కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంకిటి కిషన్ రెడ్డి, డైరెక్టర్లు నరేంధర్ రెడ్డి, రాజ్‌మహమ్మద్, బ్రహ్మనందరెడ్డి, కనుకమ్మ, రైతులు తదితరులు ఉన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించాలి

*పెగడపల్లి అక్టోబర్ 24, ప్రభాతవార్త :*

వరి ధాన్యం కోనుగోలు కేం ద్రాలలో రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలని జిల్లా సహకార సంఘం అధికారి మనోజ్‌కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం అధ్వర్యంలో నిర్వహించే కోనుగోలు కేంద్రాలను శుక్రవారం పరిశీలించి పలు సూచనలు చేశారు. రైతులకు త్రాగు నీరు, పవర్ కనెక్షన్ కల్పించాలని, కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి సహకార సంఘం సిఈవో గోపాల్ రెడ్డి, సిబ్బంది హైమద్, అనీల్, గంగన్న తదితరులు ఉన్నారు.



## ఉపాధీ హామీ పనులను పరిశీలించిన అడిషనల్ డిఆర్‌డివో శ్రీనివాస్ రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో జరుగుతున్నటువంటి ఉపాధీ హామీ పనులను స్వచ్ఛ భారత్ మిషన్ కింద నడుస్తున్న పనులను అడిషనల్ డిఆర్‌డివో శ్రీనివాస్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు తో కలిసి అంబాల, ఉప్పల్‌పల్లి, ఉప్పల్, గుండేడు మొదలైన గ్రామాలలో ఉపాధీ హామీ పనులను పరిశీలించారు. అంబాల గ్రామంలో ఎస్‌సి హాస్టల్ లో ఒక కమ్యూనిటీ ఇంకుడు గుంతను నిర్మించుటకు ఆదేశించి వెంటనే పనులు ప్రారంభించాలని, మార్కౌట్ ఇప్పించడం జరిగింది. ఉప్పల్‌పల్లి గ్రామపంచాయతీలో కంది సంపత్ అనే రైతు వేసుకున్నటువంటి డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. ఆ తోటకు సంబంధించి ఉపాధీ హామీలో గాని హార్టికల్చర్ లో గాని ఆ రైతుకు సహాయం చేయాలని కోరారు. తర్వాత ఉప్పల్ గ్రామపంచాయతీలో గల డిమాండ్ రిజిస్టర్ లను పరిశీలించి ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉండే విధంగా చూడాలని సూచించారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో గల నివాస గృహాలన్నిటికి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి లేని గృహాలను గుర్తించి వారికి స్వచ్ఛభారత్ మిషన్ లో మంజూరి చేసి 12 వేల రూపాయలు చెల్లించాలని తెలిపారు. ఎవరికైతే వ్యక్తిగత మరుగుదొడ్లు కావాలని లబ్ధిదారులు కోరినచో వారి నుండి వారి యొక్క ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్, వ్యక్తిగత బ్యాంక్ ఖాతా, రేషన్ కార్డు మొదలైన డాక్యుమెంట్లన్ని జిరాక్స్‌లు సేకరించి గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారికి పంపించి ఎస్‌బిఎం లో కలెక్టర్ ద్వారా మంజూరు చేయించుకోవాలని సూచించారు. కావున కమలాపూర్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ రేపు సాయంత్రం వరకు తప్పనిసరిగా మరుగుదొడ్లు లేని గృహాలకు సంబంధించిన వివరాల్ని సేకరించి వారికి సంబంధించిన డాక్యుమెంట్లు అన్ని తీసుకోని కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సమర్పించాలని కోరారు. తదనంతరం గుండేడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధీ హామీ నిధులతో నిర్వహించినటువంటి పెరబోయిన సంపత్ యొక్క పశువుల షెడ్లను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పశువులు ఉన్న సన్న, చిన్న కారు రైతులందరూ కూడా ఉపాధీ హామీ పథకంలో షెడ్లను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్ సంపత్, ఆయా గ్రామపంచాయతీ ల కార్యదర్శులు, ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఇంట మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆదేశాలతో మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు మున్సిపల్ కమీషనర్ మోహన్ కలిసి నేషనల్ హైవే డివైడర్ పైన ఫినాస్టిన్ 100 మొక్కలు నాటారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ నేషనల్ హైవే నూతన డివైడర్ పైన 100 ఫినాస్టిన్ మొక్కలు నర్సరీ నుండి తెప్పించి నాటడం జరిగిందని డివైడర్ మధ్యలో పూల మొక్కలు ఏర్పాటు చేస్తామని తెలిపినారు. ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలు నాటాలని మొక్కలను కాపాడినచో అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ, 6వ వార్డు కౌన్సిలర్‌లు అంగడి పురుషోత్తం, బంగారుకాళ్ళ కిషోర్, డీఈ నాగేశ్వర్‌రావు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, విజయ్, నిజాం, అశోక్, నరేష్, మున్సిపల్ సాయిరెడ్డి, కౌన్సిలర్లు బంగారు కాళ్ళ కిషోర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంతో పాటు మండలానికి సంబంధించిన లబ్దిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులతో పాటు కళ్యాణలక్ష్మి, షాధి ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అందించారు. పట్టణంలోని వీఆర్‌ఎం గార్డెన్‌లో శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్‌కు సంబంధించిన రూ. 23,62,500/- (ఇరవై మూడు లక్షల అరవై రెండు వేల ఐదు వందల రూపాయలు) చెక్కులతో పాటు, కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్‌కు సంబంధించిన రూ. 1,39,16,124/- (ఒక కోటి ముప్పై తొమ్మిది లక్షల పదహారు వేల నూట ఇరవై నాలుగు రూపాయలు) చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, అధికారులు, మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మాజీ ఎంపీపీ మారు



## శనిగరం లక్ష్మి కళ్ళు సజీవం....

### అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, తోటి డాక్టర్లు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ తిరుపతయ్య తల్లి శనిగరం లక్ష్మి (82) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. సమాజహితం కోరి నేత్రదానం చేయుటకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ను సంప్రదించారు. ఆ తర్వాత తల్లి లక్ష్మి పార్థివ దేహాన్ని తమ స్వంత ఇల్లు హన్మకొండ కు తరలించారు. వారు రాగానే ఎల్‌విపి టెక్నిషియన్ లక్ష్మణ్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారులు డాక్టర్ తిరుపతయ్య, లింగమూర్తి కుమార్తె రమ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి



సారయ్య, డాక్టర్ జగదీష్, డాక్టర్ చంద్రబాబు, టీచర్ హరి, ఉయ్యాల సురేందర్, లెక్చరర్ భువనగిరి రాజు పాల్గొని అభినందనలు తెలిపి నేత్రదాత లక్ష్మి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల అర్పించారు. ఉపయోగపడే నేత్రాలు మరణాంతరం మట్టిలో వృధా పోనియకుండా దానం చేసిన డాక్టర్ తిరుపతయ్య కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణరెడ్డి, సలహదారులు నూక రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి, జమ్మికుంట కన్వీనర్ జి. వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి కెయస్ వాసు కృతజ్ఞతలు తెలిపారు.






## ఎమ్మెల్యేను సన్మానించిన రైతులు

మెట్‌పల్లి, ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి దేవస్థానం ఆవరణలో రైతు పరస్పర సహాయ సహకార సంఘం (యంఎసీఎస్)



ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి కృషి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను జగ్గాసాగర్ గ్రామ రైతుల పక్షాన శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల పక్షాన జగ్గాసాగర్ మార్కెట్ కమిటీ సభ్యులు రైతు ట్రాన్స్‌ఫార్మర్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శాలువతో సత్కరించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, మాక్స్ కమిటీ చైర్మన్ డబ్బ రాజారెడ్డి, కమిటీ సభ్యులు సార గంగారెడ్డి, మాసం లింగం, జైడి రవి, ఆర్మూర్ సాగర్, పిడుగు గంగారెడ్డి, నాయకులు పుల్ల జగన్, డాకూరి వెంకటేష్, గాజవేణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరండి వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం కండి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

బీజేపీలో చేరండి వికసతి భారత్ నిర్మాణంలో భాగస్వామ్యం అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మెట్‌పల్లి మండల ఆత్మనగర్ గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం



నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుపాల్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారత దేశం సురక్షితంగా సుభిక్షంగా శక్తివంతమైన దేశంగా ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా నిలిచిందని ప్రధాన మంత్రి మోడీ అనుక్షణం భారత దేశ హితం కోసం పని చేస్తున్నారని ఆయనకు మన మందరం మద్దతుగా ఉండవలసిన అవసరం ఉందని సభ్యత్వ నమోదులో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛంధంగా భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటూ సభ్యత్వం చేసుకుంటున్నారని ఏ గ్రామానికి వెళ్ళిన భారతీయ జనతా పార్టీని ప్రజలందరూ ఆదరిస్తూ బీజేపీ కుటుంబంలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్, బోగ గంగాధర్, మేడిచెల్మెల రవి, గణేష్, సురేష్, ధర్మేందర్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్ రావికంటి రాజ్‌కుమార్ తల్లి రావికంటి రాజవ్వ మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్ రైతుల పక్షాన కొట్లాడుతం అనడం విడ్డూరం

### - ప్రజలు తిరస్కరించిన పార్టీ బిఆర్ఎస్

### - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆదిలాబాద్ బహిరంగ సభలో కెటిఆర్ మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులను ఉరికించి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కెటిఆర్ మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ప్రజలు మార్పు కోరుకొని బిఆర్ఎస్ పార్టీని పక్కకు పెట్టిన విషయాన్ని మరిచిపోవద్దని గుర్తు చేశారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసిన మీ ప్రభుత్వం, మీరా రైతుల పక్షాన కొట్లాడుతాం అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతు సంఘం నాయకులను, మేధావి వర్గాలను జైలులో వేసినప్పుడు తెలియదా అని మండిపడ్డారు. గత తొమ్మిది సంవత్సరాల మీ ప్రభుత్వ పాలన హయాంలో రైతుల పక్షాన నిలబడని కెటిఆర్ ఈ రోజు వాళ్లపై ప్రేమను వలకబోయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రైతుల పేరు మీద బహిరంగ సభలు ఏర్పాటు చేసి అధికారులను బహిరంగంగానే బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకున్నారా అని ప్రశ్నించారు. లక్ష ఉద్యోగాలు, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, మూడు ఎకరాల భూమి అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టారని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించడాన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే మీ పార్టీకి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు ఆరెపల్లి బాలు, పొన్నాల పరశురాములు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షుడు కావటి మల్లేశం యాదవ్, మైనారిటీ అధ్యక్షుడు ఇక్బాల్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్ యాదవ్, బాలసాని శ్రీనివాస్, రమేష్, భరత్, అభి, కిషన్, తిరుపతి తదితరులున్నారు.



## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

### - ఎఎంసి చైర్మన్ స్వరూప

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలంలోని తాడూరు, దేశాయ్‌పల్లి, అంకిరెడ్డిపల్లె గ్రామాలలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందని అన్నారు. ఈ చెక్కుల మంజూరు కృషి చేసిన సిఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కెకె మహేందర్ రెడ్డిలకు లబ్ధిదారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్లు అరపల్లి బాలు, పొన్నాల పరశురాములు, గుగ్గిళ్ల రాములు, తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మునిగల రాజు, కొత్త రవి, బాలసాని శ్రీనివాస్, భరత్, లింగారెడ్డి, ఎడ్ల తిరుపతి, భాస్కర్ తదితరులున్నారు.



## వరి, పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల దత్తతగ్రామం తంగళ్ళపల్లి మండలంలోని రాళ్లపేటలో శుక్రవారం వరి, పత్తి పంటలను వ్యవసాయ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ సతీష్, డాక్టర్ సంపత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు కాయ తొలుచు పురుగు, పొగాకు లద్దె పురుగు ఆశిస్తుందని, వీటి నివారణకు లింగకర్షక బుట్టలు అమర్చుకోవాలని రైతులకు సూచించారు. అలాగే వరిలో మానిపండు తెగులును గుర్తించారు. ఈ తెగులు పూత దశలో ఆశిస్తుందని, దీని నివారణకు ప్రొపకోనజోల్ 1మిల్లీ లీటర్ కార్బండజం ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి వెన్నులు పైకి వచ్చే దశలో ఒకసారి, వారం రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలని సూచించారు. ఈ క్షేత్ర పర్యటనలో రాళ్లపేట గ్రామ మాజీ సర్పంచ్ పరశు రాములు, రైతులు నాగరాజు, ఎల్లయ్య తదితరులున్నారు.



## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

*రామగిరి-ప్రభాతవార్త*

సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సెంటినరి కాలనీలోని సేవా భవన్ నందు టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, జ్యూట్‌బ్యాగ్ తయారి బ్యూటిషియన్ మొదలగు విభాగాలలో నిర్వహిస్తున్న ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులను సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర్ రావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువత కోసం సింగరేణి సేవా సమితి ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. కావునా ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోని, నైపుణ్యాన్ని సంపాదించి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలన్నారు.






## జ్ఞానదీప్ పాఠశాలలో చదివిన విద్యార్థి ఎస్ఐగా ఎంపిక

*ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.*

జ్ఞానదీప్ హైస్కూల్‌లో చదివిన ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి గ్రామానికి చెందిన అందె సతీష్ ఎస్ఐగా ఎంపికయ్యాడు. ఎస్ఐగా ఉద్యోగం పొందిన సతీష్ కరీంనగర్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్నాడు. చదువుకున్న పాఠశాల జ్ఞాన దీప్ హైస్కూల్‌కు ఎస్ఐగా సతీష్ రాగా, పాఠశాల చైర్మన్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువులు చెప్పినట్టుగా విని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని ఎస్ఐ సతీష్‌ను పాఠశాల చైర్మన్ మిట్టపల్లి లక్ష్మీనారాయణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉపాధి హామి పనులపై గ్రామ సభ

*రామగిరి-ప్రభాతవార్త*

మండలం లోని చందనాపూర్ లో శుక్రవారం ఎంపీడీఓ ఆధ్వర్యంలో ఈజీఎస్ గ్రామ సభ నిర్వహించి రాబోయే 2025,26 సంవత్సరానికి పనులను గుర్తించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్‌టి పనులు, ఊట కుంటలో పూడిక తీయుట, చెక్‌డ్యామ్స్, దగౌట్ పాండ్ లో పూడిక తీయుట. మైనర్ ఇరిగేషన్ కాలువ పూడిక తీయుట, ఫీడర్ కాలువ పూడిక తీయుట మరియు రైతుల పొలాల్లో ఊటకుంటలో పూడిక తీయుట, కంపోస్ట్ పిట్, పశువుల పాకలు, కోళ్ళఫారం పనుల గురించి వివరించారు. హార్టికల్చర్ లో భాగంగా రైతుల పొలాల్లో పళ్ళ తోటల పెంపకం. ఇళ్లల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసి లక్ష్మణ్, టీఏ అఖిల, పంచాయతీ కార్యదర్శి ఎఫ్.ఎ. జహంగీర్, మేట్స్ మరియు పంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## కల్వచర్లలో డీఎల్పీఓ పర్యటన


*రామగిరి-ప్రభాతవార్త*

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో మంథని డీఎల్పీఓ కొమ్మెర సతీష్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పారిశుద్య పనులు నిర్వాహన సరిగా ఉండాలని, గ్రామంలోని కంపోస్ట్ ఎరువు కొరకు నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్డు పూర్తి స్థాయిలో వినియోగించాలని తెలిపారు. నవంబర్ నెల ఆఖరిలోగా ఇంటి పన్ను వసూలు చేయాలని ఆయన ఆదేశించారు. అదేవిదంగా ట్రేడ్ లైసెన్సులు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించారు.



# ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7850 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు వినతి పత్రాన్ని సమర్పించి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డిగ్రీ,పిజి కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో స్కాలర్షిప్ అందని కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాని కారణంగా పేద,బడుగు,బలహీన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేక,కళాశాలల్లో సర్టిఫికేట్‌ల కోసం వెళ్లిన తరుణంలో ఫీజు కడితేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయకపోతే విద్యార్థులకు మద్దతుగా మరింత ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం



జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తిరుపురం రాంచందర్,బిసి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ,బిసి విద్యార్థి జిల్లా నాయకుడు దండుగుల వంశీ,బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు గాలికి వదిలేసి.. ముఖ్యమంత్రి, మంత్రులు టూర్లు

**- అయోమయంలో తెలంగాణ ప్రజలు.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఘాటుగా విసుర్లు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో అనేక కల్లబొల్లి హామీలతో, ప్రజలను అదరగొట్టి, బెదరగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 మాసాలైన ఇంత వరకు రాష్ట్ర ప్రజల మన్నలను పొందలేదని, ఆపైగా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ, కేరళ టూర్లలో, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ సౌత్ కొరియా టూర్, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మలేషియా టూర్, మంత్రి కొండ సురేఖ కోర్టుల చుట్టూ టూర్లులో ఉండగా, మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెలికాప్టర్‌ల కోసం గొడవలు పెడుతుండడంతో రాష్ట్ర ప్రజలు అయోమయంలో ఉన్నారని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎఈవోలు ఆందోళనలు చేస్తున్నారు. కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. అయోమయంలో గ్రూప్ 1 ఎక్జామ్స్ రాయని అభ్యర్థులు నిరసనలు వ్యక్తం చేస్తున్న గ్రూప్ 4 అభ్యర్థులు, మరోపక్క రోడెక్కిన విద్యుత్ ఉద్యోగులు, ఇంకోపక్క బస్సుల కోసం రోడ్లపై కూర్చున్న విద్యార్థులు సమస్యలతో సతమవుతుంటే.. రాష్ట్ర ప్రజా సమస్యలు గాలికి వదిలేసి, టూర్లలో మునిగితేలడం ఇది ఎంత వరకు సభబని..? రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దుయ్యబట్టారు. ాం ౖ త ఁ ం ప్రభుత్వంగా చెప్పుకుంటున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వరకు రైతుబందు రాలేదని, రుణమాఫీ జరగలేదని, గ్రామాలలో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. ఆడపడుచులకు ఉచితం.. ఉచితం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సద్దుల బతుకమ్మ సారే కింద ఇంత వరకు బతుకమ్మ చీరల్విలేదని, తెలంగాణ పల్లెల్లో ఆడపడుచులు శాపనార్థాలు పెడుతున్నారని, వారి పాపం తలగకుండాపోదని కౌశిక్‌రెడ్డి అన్నారు. పనులు లేక నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అయిన ప్రభుత్వం స్పందించకపోవడం దురదుష్టకరం అన్నారు. పరిపాలన అసమర్థతతను కప్పిపుచ్చుకోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హైడ్రా పేరిట రాష్ట్ర రాజధానిలో ఒక



హైడ్రామాను తెరపైకి తీసుకువచ్చి, పేద, మధ్యతరగతి ఇళ్లను ధ్వంసం చేస్తూ, మరోపక్క మూసి నది ప్రక్షాళన పేరిట ఇళ్ల ధ్వంసం చేస్తుంటే పేద ప్రజలు కన్నీరు పెట్టుకుంటున్నారని కౌశిక్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఎన్నో రకాల సమస్యలతో అన్ని వర్గాల ప్రజలు నిత్యం సతమవుతుంటే, వాటిని గాలికి వదిలేసి, కోట్ల రూపాయలు ఖర్చులు చేస్తూ, టూర్లు చేయడానికి ఆ పెద్ద మనుషులకు మనస్సులే వచ్చిందని కౌశిక్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైన కాం గ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, అమలు చేసి తీరాలని లేనిపక్షంలో కాంగ్రెస్ నేతలను రోడ్లపై తిరగనివ్వమని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల అమలులో ఇక ఎంత మాత్రం తత్సారం చేసిన తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మహిళలు మిమ్మల్ని రోడ్లపై తిరగకుండా అడ్డుకుంటారని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. రైతుల రుణమాఫీ, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, తులం బంగారం, మహిళలకు నెలకు 2500రూపాయల కోసం, రేషన్‌కార్డుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా పేద కుటుంబాలు ఎదురుచూస్తున్నారని, ప్రజలనుండి తిరుగుబాటు రాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు.

# పలు సమస్యలపై జీఎంకు వినతి పత్రం

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీకి సంబంధించి పలు సమస్యలపై శుక్రవారం జీఎం సుధాకర్ రావు కు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ అల్లం పద్మ.సెంటినరీకాలనీ లోని సింగరేణి కార్మికులు.వారి కుటుంబ సభ్యులు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు.క్వార్టర్లలో రెండు నుండి మూడు రోజులకు ఒకసారి పంపులు వస్తున్నాయని,అవికూడా 20 నిమిషాలు మాత్రమే వస్తున్నాయని, అందువలన,నిత్యావసర పరిస్థితులలో నీళ్ళు సరిపోక ఇబ్బంది పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు.శానిటేషన్‌లో భాగంగా మోరీలు తీయకపోవడంతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతోందని,వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయించేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలన్నారు.అదేవిధంగా క్వార్టర్లకు పేయింటింగ్ వేసి చాలా సంవత్సరాలు అయ్యిందని,మోరీల సైడ్ గోడలు కూలిపోవడంతో పాములు ఉండే అవకాశముందని అన్నారు.కాబట్టి ఇట్టి




సమస్యలను తమరి ద్వారా త్వరలో పరిష్కారం చేయాలని ప్రజల తరపున,ప్రజా సమస్యలను జీఎం కు వివరించారు.

# పోలీస్ శాఖ అధ్వర్యంలో సైకిల్‌ర్యాలీ

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో సైకిల్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విది నిర్వహణలో ప్రాణాలు కొల్పయిన పోలీసు అమరవీరుల స్మరిస్తూ సమాజంలో శాంతి భద్రతల స్థాపనకు పోలీసులు చేస్తున్న కృషి పట్ల ప్రజలకు అవగాహన కలిగే విధంగా సైకిల్ ర్యాలీ ఉపయోగపడుతుందని అన్నారు. శనివారం పద్మనాయక పంక్షన్ హాల్‌లో మెగ రక్త దాన శిభిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని యువత పెద్దఎత్తున పాల్గొని విజయవతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య, డిఎస్పి చంద్రశేఖర్ సిఐలు ,ఎస్ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన ప్రణాళిక

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- రోడ్డు భద్రతపై కమిషనరేట్ స్థాయి సమావేశం**







**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అధికారులు పటిష్టమైన ప్రణాళికలను రూపొందించాలని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన రామగుండం కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లా పరిధిలోని పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, రవాణా, నేషనల్ హైవే, రహదారికి సంబంధించిన అధికారులు, ఇతర డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం సిపి ఆదేశించారు. రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైదని, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రమాదాలలో 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారే ఎక్కువగా చనిపోతున్నారని, వీటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నేషనల్ హైవే 63, 363, స్టేట్‌హైవే 01, 155, 24, 15, ఇతర రోడ్లపై పోలీసు శాఖ అధికారుల ద్వారా కొనుగొన్న బ్లాక్ స్పాట్ల వద్ద పోలీస్, ట్రాఫిక్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి స్పాట్స్ సందర్శించి, ప్రమాదాలకు సంబంధించిన కారణాలు గుర్తించాలని, నివారణ మార్గాలను గుర్తించి, పరిష్కార మార్గల ఏర్పాటుకు కృషి చేయాలని, రేడియం, స్టిక్కర్లతో కూడిన సూచికలను ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల సర్వీస్ రోడ్డు వేసేలా ప్రతిపాదనలు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన, అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఎంవిఐ శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, రామగుండం ట్రాఫిక్ ఎసిపి నరసింహులు, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, సిసిఎస్ఎ ఎసిపి వెంకటస్వామి, ఎఆర్ ఎసిపి ప్రతాప్, సుందర్ రావు, డిఎంహెచ్ఓ ప్రమోద్, పంచాయతీ రాజ్ ఈఈ గిరీష్ బాబు, ఆర్అండ్‌బి డిఈ లింగరాజు, టెక్నికల్ ఆఫీసర్ బాల కృష్ణ, హెచ్‌కెఆర్ మెనేజర్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లి వెంకటేష్, రామగుండం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, అధికారులు తదితరులున్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన కార్పొరేటర్లు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన అంతటి అన్నయ్య గౌడ్‌ను రామగుండం కార్పొరేటర్లు పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్, బాలరాజ్ కుమార్, మోకు దెబ్బ జిల4ల్లా అధ్యక్షులు బెందే నాగభూషణం గౌడ్‌లు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి, సన్మానించి, అభినందనలు తెలిపారు. అంతటి అన్నయ్య గౌడ్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నిమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, విజయ రమణా రావు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు పారమిత విద్యార్థి ఎంపిక

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :** స్థానిక నగరంలోని పారమిత పాఠశాలలో చదువుతున్న భవన కృతి రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలజీ తెలిపారు. ఇటీవల కరంనగర్ పట్టణంలోని సైన్స్ మ్యూజియంలో జిల్లా సైన్స్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో 23 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అందులో పారమిత ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న భువన కృతి ఆర్టిఫిషియల్ ఇంటలీ జెన్స్ పొటెన్షియల్స్ అండ్ కన్సర్న్స్ అనే అంశంపై ఇచ్చిన సెమినార్ అందరిని ఆకట్టుకుని మొదటి స్థానం సాధించి ఈ నెల 29 రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(ఎస్‌సిఇఆర్‌టి) వారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ పోటీలలకు ఎంపికైందన్నారు. భువన కృతిని పారమిత పాఠశాల అధినేత డా.ఇనుగంటి ప్రసాదరావు, ప్రత్యేకంగా అభినందించారు. పారమిత పాఠశాలల డైరెక్టర్లు, ప్రసూన,రాకేస్, రశ్మిత, అనుకర్‌రావు, వినదరావు,వియు.ఎం.ప్రసాద్, హనుమంతరావు, టి. యస్వి, రమణ, ప్రధానో పాధ్యాయులు బాలజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్త శ్రీనాథ్, గైడ్ టీచర్స్ బాలస్వామి, ఉపాధ్యాయులు అభినతందించారు.



# కరీంనగర్ వార్త



## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** క్రీడలతోనే విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసం, ఓర్పు, సహనం అలవర్చుకుంటాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్చరీ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా చాలా ఆసక్తికరమైన క్రీడ అని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలోని పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాఠశాలకు చెందినటువంటి కె. వందన, కె.మణికెశ్వర్, జి.హర్షిణి, జి.హర్షిత, అండర్ 17 బాలబాలికల పోటీల్లో త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.


# గంగులను పరామర్శించిన మాజీ మంత్రులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మకు మాజీ మంత్రి ప్రస్తుత శాసన సభ్యులు జగదీష్ రెడ్డి నివాళులర్పించారు. నేడు నగరంలోని గంగుల నివాసంలో లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే కమలాకర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ మ్మెల్యేలుగాదరి కిషోర్, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, భాస్కర్‌రావు, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, కొత్తపల్లి చైర్మన్ రుద్రరాజు, మాజీ గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యను పరిష్కరించండి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనమైన గ్రామాల్లో, ప్రస్తుత ఆయా డివిజన్లో తాగునీటి సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఒకటో డివిజన్ బిజెపి కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందించారు. కరీంనగర్ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం, మంచినీటి పైపులైన్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా 149 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. విలీన గ్రామాల్లో, ఆయా డివిజన్ పరిధిలో ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌ను ఆయన కోరారు.



## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

**ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్**



**మానకొండూర్, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు తీసుకున్నప్పుడే పిల్లలు ఆరోగ్యంగా జీవిస్తారని ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, డీఆర్డీఓ శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం అన్నారు. బాలింతలు, గర్భిణీలు వైద్యుల సలహా మేరకు ప్రతినెల వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరలక్ష్మి, సీడీపీఓ శ్రీమతి, డాక్టర్ దివ్యవాణి, అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలను సందర్శించిన వీసీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం యల్‌యండి క్యాంపస్‌లో గల ఫార్మసీ కళాశాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥కె శ్రీశైలం, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై. కిషోర్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వీసీ క్యాంపస్‌లో గల వివిధ భవనాలను పరిశీలించి ప్రిన్సిపాల్, సిబ్బందితో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సాధిస్తున్న విజయాలు ర్యాంకులను అభినంధించారు. తరగతి గదులకు, వసతి గృహాలకు నూతన భవనాలు, క్యాంపస్ స్థలానికి ప్రహరీ గోడ నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.



# మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట

**- అన్నారం చెరువులో చేప పిల్లలు పంపిణీ - మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూర్ మండల అన్నారం గ్రామంలోని పెద్దచెరువులో మత్స్య కార్మికశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి జలాల్లోకి పూలు చల్లుతూ చేపపిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తొలివిడతలో కరీంనగర్ జిల్లాతో పాటు హన్మకొండ, వరంగల్, ములుగు, మహబూబాబాద్, జయశంకర్‌భూపాల్‌పల్లి, ఖమ్మం భద్రాద్రి, కొత్తగూడెం, జోగులాంబ గద్వాల జిల్లాల్లో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కాగా, రెండో విడుతలో మిగితా జిల్లాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని అందులో భాగంగానే అన్నారం చెరువులో చేపపిల్లలను వదలడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ విద్యాభారతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మద్ది ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ రామిడి తిరుమలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, మీస సత్యనారాయణ, మాడ తిరుపతిరెడ్డి, సాయిరి దేవయ్య, ప్రేమ్‌కుమార్, కొండ్ర సురేష్, రామాంజనేయులు, ఎర్ర శ్రీధర్, సతీష్, బొట్ల కిషన్, పప్పు సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పప్పు మల్లేశం, దావర్ల రమేష్, రేవుల కర్ణాకర్, పప్పు చిన్న మల్లేశం, కూన సంతోష్, నెల్లి కనకయ్య, కొలిపాక ఆంజనేయులు, పప్పు రాములు, పూసాల రాజు, ముదిరాజ్ నాయకులు కొలిపాక కొమురెల్లి, ప్రవీణ్, పప్పు ఓదెలు, సమ్మయ్య, రేగుల కుమారస్వామి, పప్పు రమేష్, పూసాల మల్లేశం, అనవేని రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీవరహాగుట్ట ఆంజనేయస్వామిని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం దర్శించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గంలో ప్రజలపై ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండి ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు సుప్రసన్నాచార్యులు వేదమంత్రోచ్ఛరణతో ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. కాగా ఆలయ చైర్మన్ పొత్తర్ల ఆంజనేయులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్రచారి, ఏఎంసీ చైర్మన్ ఓదెలుయాదవ్, వైస్‌చైర్మన్ తిరుమలరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, బొట్ల కిషన్, పప్పు మల్లేశం, పప్పు సమ్మయ్య, గోపు శ్రీనివాస్‌రెడ్డి, రామగిరి సంతోష్, స్వామి, లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### - ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాము

### - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత నాది అన్నారు. గత ప్రభుత్వంలో వడ్ల కొనుగోళ్లలో పేరిట దూపిడి జరిగిందన్నారు. రైతులను ఇబ్బందులు పెడితే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కోతలు చేస్తే అధికారులపై నిర్వాహకులపై చర్యలు తప్పమన్నారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా నాకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సన్న వడ్లు పండించిన రైతులకు ఈ సీజన్ నుండే 500 బోనస్ అందజేస్తామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్మిన రెండు మూడు



రోజుల్లో తమ ఖాతాల్లో డబ్బులు పడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీరుద్దీన్ జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,ఏపిఎం సుధాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,సింగిల్ విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు,ఎలిగేడు మాజీ ఉసర్పంచి వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,సహకార సంఘం సీఈవో కేశెట్టి విక్రములతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

### - కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం

### - ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

### - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త

: జూలపల్లి మండలం పెద్దాపూర్,తేలుకుంట,నాగులపల్లి,చీమలపేట గ్రామాలలో సింగిల్ విండో,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్,సింగిల్ విండో చైర్మన్,స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని ఆరుగాలం కష్టపడి తన రెక్కల కష్టంతో ఎందరో ఆకలి తీర్చే అన్నదాతకు అన్యాయం జరవద్దని అన్నారు. రైతును కష్టపెట్టిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదని గత పాలకుల చేతిలో రైతన్నలు చాలా నష్టపోయారని తెలిపారు. గతంలో మాదిరిగా రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.రైతులు పండించిన పంట విషయంలో ఎలాంటి కోతలు విధించకూడదని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశించారు. ఒకవేళ ధాన్యం కోతలు చేస్తున్నారని మా దృష్టికి వస్తే 24 గంటలకు గడవకముందే వారి బాధ్యతల నుండి తొలగించి నూతనంగా ఇతరులను చేర్చడం



జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఎవరి మాటా వినబోమని స్పష్టం చేశారు. రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులూ వచ్చిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఈ సీజన్ నుండే సన్న రకం పంటకు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. రైతు తన ధాన్యం అమ్మకం జరిపిన వెంటనే రెండు లేదా మూడు రోజుల్లోనే తమ పంట డబ్బులను రైతు ఖాతాలలోని జమ చేయడానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి వ్యవసాయ మార్కెట్ గండు సంజీవ్,ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు,తహసీల్దార్ స్వర్ణ,ఏపీఎం,ఎంపీవీవో,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు,మాజీ సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,రైతులు,హమాలీలు,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టసుఖాలను చూసే పార్టీ కాంగ్రెస్

### - ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

రైతుల కష్టసుఖాలను తెలుసుకుని తీర్చడానికే కాంగ్రెస్ పార్టీ ఉందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంతో పాటు పెగడపల్లి గ్రామంలో శుక్రవారం రోజున సింగిల్ విండోఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ విజ్జన్న ఎమ్మెల్యేగా ఉన్నంతకాలం ధాన్యం కోతలు అనే పదానికి తావు ఇవ్వమని స్పష్టం చేశారు.సీజన్లో కొనుగోలు కేంద్రాలలో తాలు తరుగు పేరుతో ఎక్కడైనా కటింగ్ చేస్తే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రానికి వస్తానని రైతులకు హామీ ఇచ్చారు. సన్నరకాల ధాన్యానికి క్వింటాలుకు 500/- రూపాయల బోనస్ చెల్లిస్తామని రైతులు ఎలాంటి సందేహాలకు పాల్పడవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి రైతుల అభ్యున్నతి కోసం పాటు పడుతుందన్నారు. రైతులకు



ఏమాత్రం అన్యాయం జరిగిన ఉప్పేక్షించేది లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా రైతుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు గాజనవీన సాధయ్య,మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,తహసీల్దార్ వకీల్,ఎంపీడీవో రామ్మోహన్ ఆచారి,ఏపిఎంలు,సీఈవోలు మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి రూ. 50వేల విరాళం అందజేసిన చేపూరి శ్రీను

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ పోచమ్మ ఆలయ పునర్మిర్మాణం కొరకు తడగొండ గ్రామస్థుడు చేపూరి శ్రీను తండ్రి గంగయ్య ఆలయ రంగుల గురించి రూ. 50వేల విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా పుట్టినరోజు సందర్భంగా గ్రామ దేవత పోచమ్మ ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందని అన్నారు. అవ మ్మవారి ఆశీస్సులు వారి కుటుంబం పై ఎల్లవేళలా ఉ తడగొండ పోచమ్మ పునర్నిర్మాణ ఆలయ నిర్మాణ కమిటీ ని కోరారు.






# మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో గాలిపల్లి తిరుపతి

పాలకుర్తి, ప్రభాత వార్త:



రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాదేశిక ప్రాంతం పుట్నూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేసులో ఈసాల తక్కలపల్లికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు గాలిపల్లి తిరుపతి ముందు వరసలో ఉన్నట్లు జోరుగా ప్రచారం జ . గాలిపల్లి తిరుపతి మొదటి నుంచి రామగుండం శాసనస భ్యులు రాజ్ కుమార్ మక్కాన్ సింగ్ ప్రధాన అనుచరునిగా పాలకుర్తి ప్రాంతంలో సుపరిచితం. ఎమ్మెల్యే రాజ్ కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకునిగా, ఎన్ఎస్‌యుఐ నాయకునిగా వ్యవహరించిన రోజుల్లో గాలిపల్లి తిరుపతి ప్రధాన అనుచరునిగా మక్కాన్‌సింగ్ వెంట వ్యవహరించారు. మొదటి నుండి మక్కాన్ సింగ్ అనుచరునిగా వ్యవహరించిన గాలిపల్లి తిరుపతి మార్కెట్ కమిటి చైర్మన్ రేసులో అందరికంటే ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ పదవి కోసం ఉమ్మడి రామగుండం మండలానికి చెందిన పలువురు నాయకులు పోటీలు పడుతున్నప్పటికి రాజశేఖర్, గాలిపల్లి తిరుపతి అభ్యర్థిత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తుంది. ఈవారం చివరికల్లా అధికారికంగా గాలిపల్లి తిరుపతి ఖరారయ్యే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయి. తిరుపతికి గనుక చైర్మన్ పదవి ఖరారు అయినా సందర్భంలో ఒక సీనియర్ కార్యకర్తకు సముచిత గుర్తింపు ఇచ్చినట్టు అవుతుందనే వాదనలు వినబడుతున్నాయి.

# అబద్ధాలు ఎన్ని మాట్లాడినా నీ రక్తపు మరకలు పోవు

పాలకుర్తి, ప్రభాత వార్త:

మాజీ శాసనసభ్యులు పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబుకు వ్యతిరేకంగా ఎన్ని అబద్ధాలు మాట్లాడిన అతనికి అంటుకున్న రక్తపు మరకలు పోవని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేశోరాం సిమెంట్ కర్మాగారం మాజీ కార్మిక నాయకుడు సూర సమ్మయ్య పేర్కొన్నారు. శుక్రవారం బసంత్ నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... పుట్ట మధు ది ఒక రక్త చరిత్ర అని అన్నారు. పెద్దపల్లి జిల్లా అభివృద్ధితో పాటు మంథని ప్రాంతానికి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేని పుట్ట మధు ఇసుక రీచ్ ల పేరు మీద యాగి చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని సమ్మయ్య ఆరోపించారు. ఆనాడు ఇసుక రీచ్ లకు వ్యతిరేకంగా వ్యవహరించి కోట్ల రూపాపాలను దండుకున్న చరిత్ర పుట్ట మధుదని అన్నారు. అక్రమంగా కోట్ల రూపాయలను కాజేసి మంథనిలో రౌడీ రాజ్యాన్ని నడిపించిన చరిత్ర పుట్ట మధుదని సమ్మయ్య ఆక్షేపించారు. ఏదో నోరు ఉన్నది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే జనం నమ్మరని శ్రీధర్ బాబు అంటేనే బ్రాండ్ అంబాసిడర్ అని, అభివృద్ధికి చిరునామా అని జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మయ్య పేర్కొన్నారు. అటు రాష్ట్రంలోనే కాకుండా ఇటు మంథనిలో కూడా ఉద్యోగ ఉపాధీ అవకాశాలు కల్పించాలని ఆలోచనతో శ్రీధర్ బాబు చేస్తున్న కృషిని పుట్ట మధు లాంటి వాళ్ళకు మింగుడు పడడం లేదని అన్నారు. ఇప్పటికైనా తన వ్యవహార శైలి మార్చుకోవాలని సూర సమ్మయ్య పుట్ట మధుకు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ బాదావత్ జ్యోతి, శంకర్, బడుగు మహేందర్, కొమురెల్లి గౌడ్, వస్త్రం నాయక్, బాలు నాయక్, శ్రీకాంత్, అజయ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం పరిశీలించారు. టియుఎఫ్ఐడిసి నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, 21వ డివిజన్‌లో చేపట్టిన రోడ్డు, మురుగు నీటి కాలువ, వంతెన నిర్మాణ పనులు, 20వ డివిజన్‌లో రైల్వే స్టేషన్ ఎదుట షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, ఎఫ్‌సిఐ క్రాస్ రోడ్డు నుంచి ఆర్ఎఫ్‌సిఎల్ వరకు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వెంట నగర పాలక సంస్థ సెక్రటరీ రాజు, ఎస్ఇ శివానంద్, ఇఇ రామన్, డిఇ జమీల్, ఎఇ మీర్, హెల్త్ అసిస్టెంట్ సునీల్ రాథోడ్ తదితరులున్నారు.

## ఎస్‌టిపి బాధితులకు రెండు పడకల ఇల్లు కేటాయించాలి


గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎస్‌టిపి బాధితులకు రెండు పడకల ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని న్యూ ఇండియా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వేముల అశోక్ డిమాండ్ చేశారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగానగర్‌లో ఓసిపి 4 రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసుకున్న మల్లు స్వరాజ్యం కాలనీలో ఇంటి స్థలాల కోసం ఎన్నో రోజులు ఉద్యమాలు చేసి, చివరికి సాధించుకొని ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి వారు వారి గూడును నిర్మించుకొని, కరెంట్, రోడ్డు, వాటర్ ఇలా ఒక ఇంటికి కావాల్సిన అన్ని వసతులను సమకూర్చుకుంటున్న సమయంలో మల్లు స్వరాజ్యం కాలనీలో దాదాపు 140 ఇండ్లకు పైగా నేల మట్టం చేశారని, అది ప్రభుత్వ భూమి అని, అది ఎస్‌టిపిల నిర్మాణం కోసం కేటాయించిందని, దాంట్లో ఏ విధమైన నిర్మాణాలు ఉండకూడదని, దాదాపు 350 ఇండ్లు ఆ కాలనీలో ఉండగా, 140 ఇండ్లను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని, వారికి ఏ విధమైన నష్టపరిహారం కూడా ఇవ్వలేదని అన్నారు. వెంటనే వారికి ఎస్‌టిపి బాధితులకు రెండు పడకల ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ తెలిపారు. మున్సిపల్ నిధులు రూ.33.90లక్షలు వెచ్చించి కొత్తగా 20వాట్ల 940 లైట్లు, 45వాట్ల 215 లైట్లు, 70 వాట్ల 114 లైట్లు, 90 వాట్ల 30 లైట్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 1300 కొత్త వీధి దీపాలను మరో 15 నుంచి 30 రోజుల్లోపు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో కొత్తగా 1219 కొత్త విద్యుత్ స్తంభాలు అవసరమని, అంచనా వేయగా, 677 స్తంభాలు ఇప్పటి వరకు వేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 542 స్తంభాలు రాబోయే నెల రోజుల్లోగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 2, 6, 20, 26, 29, 32, 38, 40, 47 డివిజన్‌లలో కొత్త స్తంభాలు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేసే ప్రక్రియ పూర్తవగా, మిగిలిన డివిజన్‌లలోనూ త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రూ.20లక్షలతో వీధి లైట్ల విడిభాగాలు కూడా తెప్పించి, వెలగని వీధి దీపాలు గుర్తించి, మరమ్మత్తులు చేయిస్తున్నట్లు తెలిపారు.

## ఎఎస్ఐగా పదోన్నతి పొందడంతో పలువురి హర్షం



**పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ కానిస్టేబుల్‌గా 1989వ బ్యాచ్‌కు చెందిన ఈదునూరి స్వామి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి, ఎల్లారెడ్డిపేట, మల్యాల, బసంతనగర్, యైటింక్లయిన్ కాలనీ, కటారంలో విధులు నిర్వహించి, పలువురి అధికారుల మన్ననలతోపాటు, వివిధ వర్గాల ప్రజల అభిమానాలు పొందుకొని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్‌గా పెద్దపల్లిలో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో పోలీసు శాఖకు పేరు తెచ్చే విధంగా ఎఎస్ఐగా పదోన్నతి పొందిన ఈదునూరి స్వామి తన తోటి సహచరులు, అదేవిధంగా వివిధ వర్గాల ప్రజలు ఎఎస్ఐగా పదోన్నతి పొందడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను రామగుండం పోలీస్‌కమిషనర్ ఎం.శ్రీనివాస్ సిపి కార్యాలయంలో అభినందించి, వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులు బకాయిలతో సహా సకాలంలో చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆస్తి పన్ను చెల్లింపుదారులు బకాయిలతో సహా సకాలంలో పన్ను చెల్లించి, నగర పాలక సంస్థకు సహకరించాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నగర కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ కోరారు. కార్యాలయ పని వేళల్లో నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌంటర్‌లో, ఇంటి ముందుకు వచ్చే బిల్ కలెక్టర్లకు చెల్లించి రశీదు పొందాలని సూచించారు., ప్రభుత్వ మీ సేవ కేంద్రంలో లేదా ఆన్‌లైన్ వెబ్ సైట్ ద్వారా కూడా చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. 9000253342 ఫోన్ నెంబర్‌కు వాట్సప్ సందేశం పంపి, ఇంటి పన్ను వివరాలు తెలుసుకునే సౌలభ్యం ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని సకాలంలో పన్ను చెల్లించి, నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సకాలంలో పన్ను చెల్లించని బకాయిదారుల ఆస్తులను జప్తు చేయడంతోపాటు చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు ప్రత్యేక శిక్షణ

- మూడవ రోజు శిక్షణకు ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఅండ్ఎండి




**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులకు సింగరేణి యాజమాన్యం, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో అక్టోబర్ 23 నుంచి 26 వరకు జరిగే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మూడవ రోజు ముగింపు కార్యక్రమానికి సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో సంస్థ డైరెక్టర్ పా జి.వెంకటేశ్వర్ రెడ్డి, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజ్‌కుమార్, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టియుసి నాయకులు జనక్ ప్రసాద్‌తోపాటు నాయకులు ఎల్.ప్రకాష్, వైవి.రావు, మడ్డి ఎల్లాగౌడ్, కందికట్ల వీరభద్రం, వంగ వెంకట్, ఆరెల్లి పోశం, జిగురు రవీందర్, ఎం.రాంచంద్రారెడ్డి, ఖాజీ సైదా, కె.మల్లికార్జున్, రమణమూర్తితోపాటు తదితరులున్నారు.ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఇండియా వారి మైనింగ్ డివిజన్‌కు సంబంధించి విధి విధానాలు, సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యంలో అనుసరించాల్సిన విధి విధానాలు, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నేడు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ ఎ.ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. కార్య క్రమంకు పోలీసు ఉన్నతాధికారులు హాజరవుతారని, రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- ఒకరికి తీవ్ర గాయాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.** ఎన్టీపీసీ ఆర్ఆర్ గార్డెన్ వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గోదావరిఖని కాకతీయ నగర్‌కు చెందిన సిరిపురం వంశీ (27) అనే యువకుడు మృతి చెందాడు. సిరిపురం వంశీ, తన స్నేహితుడు తిలక్ నగర్‌కు చెందిన మాదాసు సాయి నితీష్‌తో కలిసి టిఎస్ 22 జె 5668 నెంబర్ గల యమహా ఎఫ్‌జెడ్ మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, మోటార్ సైకిల్ నడుపుతున్న సాయి నితీష్ మోటార్ సైకిల్‌ను అతి వేగంగా నడపటం కారణంగా అదుపు తప్పి కింద పడిపోయారు. ఈ క్రమంలో వెనుకాల కూర్చున్న వంశీ ఎగిరి రోడ్డుపై పడగా, తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలు అయి ముక్కు, చెవి, నోటి నుంచి రక్తం కారి అక్కడికక్కడే మృతి చెందాడు. మోటార్ సైకిల్ నడిపిన సాయి నితీష్‌కు కూడా తీవ్ర గాయాలు కాగా, స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి సిరిపురం శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్టీపీసీ ఎస్ఐ కె.సతీష్ తెలిపారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 12వ డివిజన్ సంజయ్‌నగర్‌కు చెందిన కండె రామస్వామి ఆటో డ్రైవర్ షుగర్‌తో బాధ పడుతూ ఇటీవల వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించగా, వైద్యులు కండె రామస్వామి చికిత్స చేసి కాలు తీసివేశారు. ఆటో మీదనే ఆధారపడి జీవిస్తున్న రామస్వామికి కాలు తీసివేయడంతో కుటుంబ పరిస్థితి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నట్లు గోదావరిఖని రాంమందిర్ ఏరియా ఆటో యూనియన్ అడ్డా నాయకులు మడిపల్లి మల్లేష్‌కు తెలపగా యూనియన్ నాయకుల ద్వారా రామస్వామి కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యవ సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పొట్ల శ్రీనివాస్, ఎస్‌కె చోటు, పార్వతి గట్టయ్య, గురజాల మధు, సకినాల శ్రీనివాస్, వేణుగోపాల్, సురేష్, రాజశేఖర్, సదానందం, పరశురాం, చంద్రమౌళి, సతీష్, గద్దం శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.**



నవంబర్ 4న హైదరాబాద్ ఆర్టీసీ భవన్‌లో రాష్ట్ర మీ సేవ సంఘం సమావేశంకు సంబంధించిన ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మీసేవ నిర్వాహకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అమెరికన్ కంపెని" సీఓఆర్ ట్రాస్కర్"లోఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని రామకృష్ణకాలనీలో గల వాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో అమెరికన్ బెస్టు కంపెని సీఓఆర్ ట్రాస్కర్ యంబిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించింది.జెడి (జెస్టుఏమినెట్) గ్రూప్ డిస్కషన్స్,వ్యక్తిగత నైపుణ్యాలను పరీక్షించారు.ప్రతి విభాగంలో వారి యొక్క ప్రతిభను చాటీ నలుగురు విద్యార్థులు ఏ.మనస్వవిని,ఏ.మౌనిక,వానియాఎరమ్,జుబైరామహ్మదీ ఉద్యోగాలు సాధించినట్లు కళాశాల జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ, కార్పోరేట్ సంస్థలలో ఉన్నత స్థానాలను సాధించుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సంయుక్త కార్యదర్శి డా.డి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు విశ్వనాథ్, వినోద్, సి.హెచ్. ప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్లేస్‌మెంట్ అధికారి సతీష్‌రెడ్డి, డాక్టర్.ఇ.హరి ప్రసాద్ తదితరులు అభినందించారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.



అంతర్జాతీయ చిత్ర కళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్‌లో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా గీసిన పలు రకాల డ్రాయింగ్స్, పెయింటింగ్స్, దేవతామూర్తుల చిత్రాలు, సైన్స్ సంబంధిత చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక కళ అంతర్గతంగా దాగి ఉంటుందని, దానిని బాల్యంలోనే గుర్తించి, వారి ఆయా కళల్లో శిక్షణ ఇప్పించినట్లయితే వారు భవిష్యత్‌లో గొప్ప పేరు సాధించే అవకాశం ఉందని అన్నారు. ఇలాంటి నైపుణ్యాలను మెరుగు పరిచే కార్యక్రమాలను ప్రోత్సహించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బిసి, ఎస్సీ, ఎస్టీ పేదల రాజ్యాధికారిన్న చేపట్టాల్సిందే

– ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళన ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.** బిసి, ఎస్సీ, ఎస్టీ పేదల రాజ్యాధికారిన్న చేపట్టాల్సిందేనని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ అన్నారు. నవంబర్ 3న కాన్సిరాం ప్రాంగణం కెబిఆర్ పంక్షన్ హాల్ ఆదిభట్ల హైదరాబాద్‌లో జరిగే ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం ఒకటవ ప్లీనరీ విజయవంతం చేయాలని శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ హాజరు కాగా, జిల్లా కన్వీనర్ కనకం గణేష్, జిల్లా కో కన్వీనర్ న్యాతరి శ్రీనివాస్ మహారాజ్, జిల్లా కార్యదర్శి ఎదుల్ల శంకరయ్య మహారాజ్, ఆవునూరి సతీష్ మహారాజ్, క్యాదాసి రమేష్ హాజరై మాట్లాడారు. మొదటి ప్లీనరీని విజయవంతం నిర్వహించడంలో భాగంగా నవంబర్ 3న ధర్మ సమాజ్ పార్టీ మహాసమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.



## ప్రజాభిప్రాయ సేకరణ సభ ముందు ధర్నా చేస్తాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ యాజమాన్యం తెలంగాణ ప్లాంట్ నిర్మాణం కోసం నవంబర్ నెలలో జరిపే ప్రజాభిప్రాయ సేకరణ సభ ముందు పునరావాస గ్రామాల ప్రజలతో ధర్నా చేస్తామని 3వ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. మూడవ డివిజన్ ఎన్టీపీసీ పునరావాస గ్రామం న్యూపోరట్‌పల్లి గ్రామ అభివృద్ధి కొరకు నిధులు కేటాయించాలని సిఎస్ఆర్ అధికారులకు ఎన్నో సార్లు వినతులు ఇవ్వగా, 2022లో 40లక్షల రూపాయలు మంజూరు చేవారని తెలిపారు. ఎన్టీపీసీ సివిల్ ఇంజనీరింగ్ అధికారులు సరిగ్గా సర్వే



చేయని కారణంగా కొన్ని రహదారులను మిస్ చేయడం వల్ల ఇరవై ఆరు లక్షల వరకే టెండర్ అయిందని, మిగతా రోడ్స్ కూడాచేయాలని, కోరగా, తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారని, కానీ కాంట్రాక్టర్ ఎన్టీపీసీ అధికారుల నుంచి తమకు ఎటువంటి ఆదేశాలు లేనందున సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టమని, కాంట్రిక్ట్ మెటీరియల్ తీసుకెళ్లారని తెలిపారు. ఎన్టీపీసీ సిఎస్ఆర్ అధికారుల నిర్లక్ష్యానికి గ్రామంలోని మిగతా రోడ్లు వేయని కారణంగా, సోమవారం గ్రామ ప్రజలతో ఎన్టీపీసీ మెయిన్ గేట్ ముందు నిరసన, వంట వార్పు చేపడుతామని తెలిపారు. అదేవిధంగా సివిల్ అధికారుల తప్పిదాల వలన పూర్తిగా రహదారులు నిర్మించకపోవడం, దీనిపై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి కొలుముల ఫౌండేషన్ చేయూత



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మనవేణి రాజు లివర్ సమస్యతో బాధపడుతూ కరీంనగర్ ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నాడు,వ్యాధి పెద్దది కావున వారి ఆర్థిక పరిస్థితులు సరిగా లేని కారణంగా తన భర్తను బ్రతికించు కోవాలి అనే ఉద్దేశ్యంతో తన భార్య దాతల సాయం కోరుతూ సోషల్ మీడియాలో తన పరిస్థితిని చెప్పుకుంది దీనికి చెలించిన జూలపల్లి మాజీ ఎంపిటీసీ అమరగాని ప్రదీప్ కుమార్,పెద్దాపూర్ మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్‌గౌడ్ ఈ విషయాన్నీ కొత్తూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం కెనడాలో నివాసం కొలుముల దామోదర్ ఫౌండేషన్ చైర్మన్ కొలుముల దామోదర్ యాదవ్‌కి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే స్పందించిన దామోదర్ తన వంతుగా 5000 రూపాయలు పంపించగా మాజీ వార్డు సభ్యులు తీగల అశోక్‌గౌడ్ కరీంనగర్‌లోని ఆసుపత్రికి వెళ్లి రాజు భార్యకి అందించారు. దామోదర్ కెనడాలో ఉంటూ కూడా పుట్టిన గడ్డమీద ఉన్న ప్రేమతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న దామోదర్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు చల్లగా ఉండాలని మాజీ సర్పంచ్ కంకణాల భారతి జ్యోతి బస్ గ్రామ పెద్దలు కోరుతూ అభినిందించారు.

## పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



**జూలపల్లి,ప్రభాతవార్త :** తేది 03.11.2024 ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా బంధంపల్లి స్వరూప గార్డెన్‌లో జరిగే మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను శుక్రవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర,జిల్లా మున్నూరు కాపు సంఘ నాయకులు బండి సంజీవ్,చింతపండు మహేందర్ మాట్లాడుతూ మండల లోని మున్నూరు కాపు కులస్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శంకరయ్య,పెంట లచ్చయ్య,బండి రాజిరెడ్డి, ఆయిల రాజయ్య,కొప్పుల మహేష్,బండి స్వామి,వంగపల్లి వెంకట రమణ,ఖమ్మం సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## చొప్పదండిలో ఎరువుల దుకాణాల తనికి



చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రియ దర్శిని శుక్రవారం తనికి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రయించవద్దని హెచ్చ రించారు. విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఎరువులు ఈ పోస్ మెషిన్ ద్వారానే విక్రయాలు జరపాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగేశ్వరీలో వైభవం ఏఐ సదస్సు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



వాగేశ్వరీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో తెలంగాణ ప్రభుత్వం టాస్క్,ఐఐఐటీ హైదరాబాద్,ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సంయుక్తంగా వైభవం ఏఐ కార్యక్రమం నిర్వహించినట్లు,ఈ సదస్సు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ వ్యాప్తికి దోహదపడే ఏఐ యాత్ర ప్రాజెక్ట్‌లో భాగంగా జరిగిందని కళాశాల జనరల్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రంజిత్ రాజ్ స్వేచ్ఛ సంస్థ తరుపున హజరైతమ బృందంతో కలిసి విద్యార్థులకు ఇటీవల ఏఐ రంగంలో చోటు చేసుకుంటున్న బూం ను,వివిధ ఏఐ టూల్స్ గురించి,వాటీ పరిమితులను, భారతీయ భాషల ప్రాతినిధ్యం లోపాన్ని వివరించారు. మరోఅతిథి డిడియం కరీంనగర్ యం.గంగాప్రసాద్, మాట్లాడుతూ టాస్క్ తరుపున అనేక కార్యక్రమాలు ,ఇంటన్‌షిప్స్ నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు.అనంతరం అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో చైర్మన్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి జి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు,ఐఐసీ కౌన్సిల్ కన్వీనరన జి.యస్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే..

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయము బాలికల క్రీడా పోటీలు తిమ్మాపూర్ మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ గురుకులం బాలికలు ఎల్ యం డి కాలనీలో అండర్ 17 విభాగంలో ఈ నెల 23 నుండి 25 వరకు జరిగాయి.ఈ క్రీడల్లో గెలుపొందిన బాలకలకు మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఆర్సీఓ.యం. అంజలి,ప్రిన్సిపాల్ సరిత విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారిన మారని విద్యార్థుల భవిష్యత్

**వేములవాడ, ప్రభాతవార్త.**

ఎన్ని ప్రభుత్వాలు మారిన విద్యార్థుల భవిష్యత్ మాత్రం మారడం లేదని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ విడుదల చేయాలని తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ముట్టడించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్లు విడుదల చేయని కారణంగా అవి 8000కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో విద్యార్థులు, యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులందరూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని, వారు స్కాలర్‌షిప్ మీద ఆధారపడే విద్యను అభ్యసిస్తున్నటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ పూర్తి చేసుకొని పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కావాలని, ప్రైవేట్ కళాశాలలకు వెళ్తే రియంబర్స్ మెంట రాలేదని, డబ్బులు కట్టాలని అంటున్నారని, తద్వారా డబ్బులు కట్టలేక, పై చదువులు చదవలేకనే మధ్యలోనే ఆపేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్, సా ్కలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలను ఉధృతం చేసి ముందుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల్ల సాయి భరత్, కదారి శివ, నాయకులు ప్రభాష్, రవి తేజ, అఖిల్, రవి, సంతోష్, రిజ్వాన, ఆచల్, శ్రీవల్లి తదితరులున్నారు.




## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బిజెపి వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని వట్టిమల్ల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మికత పెంపొందుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని అన్నారు. అనంతరం నిమ్మపెల్లి గ్రామంలో జర్నలిస్టు దప్పుల కరుణాకర్, నరేష్‌ల తల్లి ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మల్కాపేట, కొలనూర్ గ్రామాల్లో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, మండల అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ, నాయకులు రవి, తిరుపతి, దిలీప్, శ్రీనివాస్, ప్రవీణ్, పరశురాములు, శేఖర్ తదితరులున్నారు.



## దేవాలయాల అభివృద్ధికి కృషి

### - వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కొనరావుపేట, ప్రభాతవార్త.**

దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో ప్రాచీన దేవాలయాలు ఎన్నో ఉన్నాయని, వాటి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వ విప్ సందర్శించి, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చేపూరి గంగాధర్, నాయకులు పుంగం గౌడ్, దర్శనాల శంకరయ్య, మాజీ సర్పంచ్ కొమ్ము స్వప్న దేవరాజ్, ఐరుకుల శ్రీనివాస్ తదితరులున్నారు.



## భక్తితో అమ్మను కొలిస్తే కష్టాలు దూరం

### ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాసలో 108 శ్రీచక్ర సహిత లలితామాత ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప మాట్లాడుతూ ఎవరైతే భక్తితో లలితామాత అమ్మవారిని కొలుస్తారో వారికి కష్టాలు దూరమవడమే కాకుండా అంతా మంచే జరుగుతుందని తెలిపారు.జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితమాత ఆలయంలో చెల్లం స్వరూప ఆధ్వర్యంలో శుక్రవారం సుహాసినులు శ్రీచక్రాలకు కుంకుమపూజ,అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించి లలితా సహస్రనామ పారాయణం గావించారు.ఈ సందర్భంగా చెల్లం స్వరూప మాట్లాడుతూ ప్రతిరోజు ఆలయానికి వెళ్లి దైవదర్శనం చేసుకొని నియమ నిష్టలు పాటించి వారి వారి కార్యాల్లో నిష్ణాతులైతే ఆ కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడడమే కాకుండా బాధల నుండి రక్షిస్తాడని



చెప్పారు.శ్రీచక్రాలకు కేవలం సుహాసినులే కుంకుమ పూజ చేయడం మహిళలు అదృష్టంగా భావించాలన్నారు.ద్వైవనామస్మరణ,ఆలయ దర్శనం చేయడం వల్ల మనిషికి తెలియని శక్తి వస్తుందని దాంతో ఉత్సాహంగా జీవితాన్ని గడుపవచ్చని ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప వివరించారు.భక్తుల లలితమాత పారాయణంతో ఆలయంతో పాటు చుట్టుప్రక్కల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొన్నది.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో పాంపట్టి రవీందర్, మహేందర్ ,పూటూరి కళ్యాణి,పెద్ద సంఖ్యలో మహిళలు,పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బుగ్గారం,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గంగాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించిన గొల్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ రాజసుమన్‌రావు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గొల్లపల్లి భీమ సంతోష్,గంగాపూర్ తాజా మాజీ సర్పంచ్ దొరగాండ్ల జగన్,సిబ్బంది గంగాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## దొంగకు నాలుగు నెలల కారాగార శిక్ష

**వేములవాడ, ప్రభాతవార్త.**

దొంగతనం కేసులో దొంగకు నాలుగు నెలల కారాగార శిక్షను విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి శుక్రవారం తీర్పు వెల్లడించారని వేములవాడ సిఐ వీర ప్రసాద్ తెలిపారు. వేములవాడ పట్టణం తిప్పాపూర్ గ్రామానికి చెందిన మైలారం శ్రీనివాస్ కరెంట్ మోటార్ వైర్ దొంగతనంకు పాల్పడిన నిజామాబాద్ జిల్లా వీరన్న గట్టు గ్రామానికి చెందిన గుండారం గంగారాంపై 17.06.2024న వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి నిందితున్ని రిమాండ్ తరలించినట్లు తెలిపారు. విచారణ అనంతరం విచారణ అధికారి ఎస్ఐ అంజయ్య కోర్టులో ఛార్జి షీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ప్రాసిక్యూషన్ తరుపున పి.విక్రాంత్ కేసును వాదించగా, పూర్వ పరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తుడు గుండారం గంగారంకు నాలుగు నెలల కారాగార జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

### - సిఐ వెంకటేశ్వర్లు

**చందుర్తి, ప్రభాతవార్త.**




పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పద్మనాయక కల్యాణ మండపంలో శనివారం ఉదయం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. చందుర్తి సర్కిల్ పరిధిలో యువకులు స్వచ్ఛందంగా మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సిఐ పిలుపునిచ్చారు.

## బిడి కార్మికుల మహాసభను జయప్రదం చేయండి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

ఈనెల 26న జగిత్యాల జిల్లా మల్యాలలో జరగబోయే జగిత్యాల జిల్లా బిడి కార్మికుల అనుబంధ సంఘం మహాసభను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష పైచిలుకు కార్మికులు ఉంటారని పేర్కొన్నారు.బిడి పరిశ్రమ సంక్షోభంలో అనేక హక్కులు సంక్షేమ పథకాలు కోల్పోతున్నారు.కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఈ బిడి కట్టలపైన నిండు డేంజర్ గుర్తులు వేయడం బిడి ఆకు కొనడం,బిడి కట్టల అమ్మకంపై జిఎస్టీని పెంచి అనేక రకాల నిషేధాలు పెట్టడం మూలంగా కొంత మేరకు ఉపాధిని కార్మికులు కోల్పోయి పనిలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఇఎస్ఐ హాస్పిటల్‌ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్,శ్రీగాద దేవదాసు,వెన్న మహేష్,మండల ఎఐటియుసి కన్వీనర్ రాచర్ల సురేష్,మండల మహిళా బిడి కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్‌గా సిరిసిల్లకు చెందిన సుబాష్

**సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**

హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్‌గా సిరిసిల్లకు చెందిన ఎల్లె సుబాష్ నియమితులయ్యారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన సుబాష్ 1991 సంవత్సరంలో బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉద్యోగం సాధించి కోరుట్ల మున్సిపాటిలో సేవలందించారు. అక్కడ నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. హెచ్ఎండిఏ జాయింట్ డైరెక్టర్‌గా ఎదిగిన సుబాష్‌కు పలువురు నాయకులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

## సన్న రకాలకే రూ. 500 బోనస్

## ఎమ్మెల్యే విజయ రమణ రావు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మీ ఎమ్మెల్యేగా విజ్జన్న ఉన్నంతకాలం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కోత అనే పదానికి తావు ఇవ్వమని స్పష్టం చేశారు. సీజన్ లో కొనుగోలు కేంద్రాలలో తాలు, తరుగు పేరుతో ఎక్కడైనా కటింగ్ చేస్తే రైతులు తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రానికి వస్తానని రైతులకు హామీ ఇచ్చారు. సన్న రకాల ధాన్యానికి రైతులకు హామీ ఇచ్చారు. సన్న రకాల ధాన్యానికి క్వింటాళ్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు ఎలాంటి సందేహాలు అపోహాలు వద్దని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి రైతులు అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారని, రైతులకు ఏ మాత్రం అన్యాయం జరిగిన ఉపేక్షించేది లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు కూడా రైతుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. అంతకుముందు కనగర్తి గ్రామం నుండి హరిపురం గ్రామం వరకు 3 కోట్లతో బిటీ రోడ్డు మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే విజయ రమణ రావు ను శాలువాతో నాయకులు, హరిపురం గ్రామస్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహశీల్దార్ బి. యాకన్న, ఎంపిడివో జి. తిరుపతి, ఏపిఎం లతా మంగేశ్వరి, సిఈవో లు ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పిట్టల రవి కుమార్, నాయకులు ఎదవెల్లి జైపాల్ రెడ్డి, బైరి రవి గౌడ్, దొడ్డే శంకర్, సామా శంకర్, సంతోష్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 36 ఫీట్ల వెడల్పుకు ముందుకు వచ్చిన ప్రజలకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం మడక నుండి శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం కు వెళ్ళే రహదారి కి రోడ్డు వెడల్పులో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ప్రజలతో మాట్లాడి ప్రజల సహకారం ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే సూచించి రోడ్డుకు ఇరువైపులా సమానంగా రోడ్డు 36 ఫీట్ల వెడల్పుకు రేవుతో మార్క్ పెట్టారు. వెడల్పుకు సంబంధిత అధికారులు శుక్రవారం జెసిబి సహాయంతో 36 ఫీట్ల రోడ్డు వెడల్పు చేస్తుండగా దీనికి గోడలు ఇల్లు పోయే యజమానులు ముందుకు వచ్చి సహకరించిన వారికి అదే విధంగా ముఖ్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజయ రమణ రావు కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఎంపిడివో జి. తిరుపతి, ఎస్ఐ జి. అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు బోడకుంట చిన్నస్వామి, తీర్థాల రాజారం తో పాటు ఇతర నాయకులు ఎంపివో ఎండి. షబ్బీర్, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## విజ్జన్న కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి రాములపల్లె శివాలయం నుండి ముప్పిరితోట మీదుగా ధూళికట్ట వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 12 కోట్లు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు కృతజ్ఞతలు తెలిపి గ్రామంలో బాణసంచా పేల్చి సీట్లను పంపిణీ చేశారు. ముప్పిరితోట గ్రామస్థులు విజ్జన్నకు అండగా ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు సందవేణి తిరుపతి,ప్రధాన కార్యదర్శి పూరెల్ల మల్లేశం,యువ నాయకుడు పూరెళ్ల శ్రావణ్,నాయకులు కందుల కొమరయ్య,ముత్యం శంకరయ్య,రంగు కొమరయ్య,పెద్దపల్లి దేవరాజు,ముత్యం లచ్చయ్య,మహమ్మద్ అలీ లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలంలోని తేలుకుంట కేజీబీవీ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్స వం అవగాహన వారోత్స వాలలో భాగంగా,అయోడిన్ లోపం వలన కలిగే శారీరక,మానసిక ఆరోగ్య రుగ్మతలను వివరించడం జరిగింది. అయోడిన్ రుగ్మతలను అధిగమించడానికి అందరూ అయోడిన్ కలిగిన ఉప్పుని తీసుకోవాలని సూచించడం జరిగింది. పొగాకు,వాటి ఉత్పత్తుల వలన కలిగే ఆరోగ్య సమస్యలపై,నిర్మూలన చర్యలు గురించి విద్యార్థులకు మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## దొంగతనం కేసులో వ్యక్తికి నాలుగు

## నెలల ఖారాగార జైలు శిక్ష

**-- తీర్పు వెల్లడించిన వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి**

**-- ప్రకటన విడుదల చేసిన పట్టణ సిఐ వీర ప్రసాద్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ పట్టణానికి చెందిన తిప్పపూర్ గ్రామానికి చెందిన మైలారం శ్రీనివాస్ (37) తండ్రి రాములు అను అతడు కరెంటు మోటార్ వైర్ దొంగతనం కు పాల్పడిన గుండారం గంగారం తండ్రి పెద్ద గంగారం వీరన్నగుట్ట గ్రామానికి చెందిన అతను జూన్ 17న వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ తరలించారు. విచారణ




అనంతరం విచారణ అధికారి ఎస్ఐ అంజయ్య కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయకుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పి. విక్రాంత్ కేసు వాధించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్థుడు గుండారం గంగారం కు నాలుగు నెలల కారాగార జైలు శిక్ష విధించినట్లు సిఐ వీర ప్రసాద్ తెలిపారు.

## పశు సంరక్షణ సమగ్ర సర్వే పోస్టర్ ఆవిష్కరణ

ఎలిగేడు,ప్రభాతవార్త :

అఖిలభారత పశుగణన ఆధ్వర్యంలో అక్టోబర్ 25నుండి ఫిబ్రవరి28 వరకు నాలుగు నెలల పాటు పశుగణన సమగ్ర సర్వే నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి ఝూన్సీ తెలిపారు. శుక్రవారం ఎలిగేడు గ్రామ పంచాయతీ ఆవరణంలో సమగ్ర సర్వే పోస్టర్ను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర సర్వే సమాచారం అందించి పశుగణన పథకాల రూపకల్పనకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మాజీ సర్పంచి రాజనర్స య్య,బూర్ల సత్యం,అసిస్టెంట్ సర్జన్ శంకర్,అమ్ముల రమేష్,సమ్మయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మానించిన పండ్ల వ్యాపారులు

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలో కోతుల బెడద లేకుండా ప్రజలు కోతుల ద్వార పడుతున్న ఇబ్బందులను తొలగించిన మున్సి పల్ చైర్‌పర్స న్ పెండ్రు రమసురేష్‌రెడ్డిని శుక్రవారం మంథని పట్టణంలోని పండ్ల వ్యాపారులు సన్మానించారు. పట్టణంలో కోతుల బెడదతో తాము ఆర్థికంగా అనేక విధాలుగా నష్టపోయామని తాము చేసిన విజ ్ఞప్తులకు స్పందించిన మున్సి పల్ చైర్‌పర్స న్‌ను వారు మున్సి పల్ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారులు పాల్గొన్నారు.

## ఐదుగురు వ్యక్తుల బైండోవర్

మంథని - ప్రభాతవార్త

మంథని ప్రాంతంలో గతకొంతకాలంగా ప్రభుత్వం సరఫరాచేసే రేషన్‌బియ్యంను అక్రమంగా తరలిస్తూ పలు సందర్భాల్లో పట్టుబడ్డ 5గురు వ్యక్తులను శనివారం మంథని తాహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. వీరిలో రాచర్ల రమేశ్, వేముల మహేశ్, భీమినేని రాజేష్, బుద్దార్థి సమ్మయ్య, కాసు రాజ్‌కుమార్‌లు ఉన్నారని ఆయన తెలిపారు. వీరు ఇకముందు పిడిఎస్ బియ్యాన్ని తరలించకుండా ఉండేవిధంగా బైండోవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గుడుంబా తయారీ, విక్రయదారుల బైండోవర్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో నిషేధిత గుడుంబా తయారు చేస్తూ, విక్రయిస్తూ తనిఖీల్లో గతంలో పట్టుబడ్డ నిందితులను ముత్తారం తహశీల్దార్ సుమన్ ముందు మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయి కుమార్ శుక్రవారం బైండోవర్ చేశారు. మండలంలోని నిషేధిత గుడుంబా తయారు చేసి, విక్రయిస్తున్నారన్న సమాచారంతో గతంలో తనిఖీలు నిర్వహించగా, మండలంలోని అడవీ శ్రీరాంపూర్, ముత్తారం, రామకృష్ణాపూర్, మచ్చుపేట, కేవనపల్లి, హరిపురం గ్రామాలకు చెందిన గుడుంబా తయారీ, విక్రయదారుల పట్టుబడగా, వారిని లక్ష రూపాయల పూచికత్తుపై సంవత్స ర కాలానికి బైండోవర్ చేసినట్లు మంథని ఎక్సైజ్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేందర్, మహేందర్, రఘు తదితరులున్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు

## - ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.

గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా కేశనపల్లి గ్రామంలో శానిటేషన్ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు చెత్తను ఆరు బయట పడేయవద్దని, చెత్త సేకరణ బండ్లకే ఇవ్వాలని, అలా కాకుండా చెత్తను ఆరు బయట వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేగాకుండా చాలా రోజులుగా నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలువల్లో పూడిక తీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని,గుంతల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ పంచాయతీలో రిజిస్టర్లను తనిఖీ చేశారు. పన్నులు సక్రమంగా వసూళ్లు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

# ఆధిపత్యం కోసం కాదు అభివృద్ధి కోసమే ప్రభుత్వంతో కలిసి పనిచేస్తా

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల గొల్లపల్లి రోడ్డులో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్బంగా జగిత్యాల జిల్లా కేంద్రం నుండి తరలిపోయిన సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో జగిత్యాలకు తీసుకువచ్చి 240 సీట్లు సాధించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ని కళాశాలలో సత్కరించి దన్యవాదాలు తెలిపిన జగిత్యాల జిల్లా దళిత సంఘాల సభ్యులు,కళాశాల ఉపాద్యాయులు, విద్యార్థులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల,మత రహిత సమాజం కావాలంటే విద్యతోనే సాధ్యమని, తల్లిదండ్రుల,గురువుల కలలను సాకారం చేయాలని,జగిత్యాల ప్రాంత విద్యార్థుల కోసం సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ఇక్కడికి తీసుకురావడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రితో కలిసి పనిచేసి జగిత్యాల అభివృద్ధికోసమే ఆదిపత్యం కోసం కాదన్నారు.కొంతమంది విద్యార్థినిలు సోషల్ వెల్ఫేర్ నుండి ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లడం అభినందనీయమని అన్నారు.కళాశాలను జగిత్యాలకు మళ్లీ బదిలీ చేసిన ముఖ్యమంత్రికి విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,కౌన్సిలర్లు,కళాశాల ప్రిన్సిపల్,నాయకులు,పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాక్స్ చైర్బన్ రాజసుమాన్‌రావుతో కలిసి మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కట్ట లక్ష్మణరావు,చాడ సత్తన్న,మాజీ సర్పంచ్ కాసారపు అరవింద్‌గౌడ్ ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు నేరెళ్ల మహేష్,కాశ గంగాధం,మార్కెట్ కమిటీ సింగిల్ విండో డైరెక్టర్లు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యంతో చదవాలి

*ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి, క్రమ శిక్షణతో మెదిలి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. వెంకటేశ్వర్లు అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. క్రమశిక్షణతో కూడినటువంటి విద్యను అభ్యసించాలని, చక్కటి వాతావరణంలో విద్యార్థులకు అధ్యాపకులు బోధన అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అధ్యాపకులు చెప్పినటువంటి విషయాలను క్షుణ్ణంగా అభ్యసించి రాబోయే పరీక్షలను విజయవంతం ఎదుర్కొని మంచి మార్కులు సాధించి పేరును తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆసం సంజీవ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

**నేడు ఛలో ఢిల్లీకి బిసిలు తరలిరావాలి**

**రాష్ట్రబిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు**

**కొత్త విజయ భాస్కర్ పిలుపు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పార్లమెంట్‌లో బిసి బిల్లులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న ఛలో డిల్లీ కార్యక్రమం చేపట్టామని బిసిలు అందరూ తరలిరావాలని బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.శుక్రవారం విజయ్ భాస్కర్ జగిత్యాలలో మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు నేడు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 14 డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు కార్యక్రమం చేపట్టామన్నారు.బిసి కులగణన చేపట్టి బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 2 లక్షల కోట్లు బిసిల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని విజయ్ భాస్కర్ కోరారు.



## మన్నెగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన హెల్త్ డిపార్ట్మెంట్

*భీమారం,ప్రభాతవార్త :*

మేడిపల్లి పిహెచ్‌సి డాక్టర్ రమ ఆదేశాల మేరకు భీమారం మండల మన్నెగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఎల్‌ఎచ్‌పి సుజాత,ఎఎన్‌ఎం శ్రీలత సందర్శించి విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత,అయోడిన్ గురించి వివరించారు.సుజాత విద్యార్థులతో మాట్లాడుతూ చేతులు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని,అలాగే నోటీలో వేళ్లు పెట్టుకోకూడదని తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని వివరించారు.శ్రీలత మాట్లాడుతూ బయట కిరాణ షాప్‌లో దొరికె చిరుతిండ్లను తినకూడదని వాటివల్ల అనారోగ్యం కలుగుతుందని రోజు కొంచెం బెల్లం తింటే ఆరోగ్యానికి మంచిదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు మామిడిపల్లి శ్రీనివాస్,ఆశా వర్కర్లు,వసంత,లత,శకుంతల,జల,పాఠశాల ఉపాద్యాయులు బి.ఆంజనేయులు, స్వప్న,ప్రవళిక,శిరీష,ఝాన్సీ పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటి చైర్మన్

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలంలోని లంబాడి పల్లి, తక్కలపల్లి, మేడమ్‌పల్లి, మానాల గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను



చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం మల్యాల మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునీందర్, మల్యాల ఏపిఎం రాజయ్య, సీఈవో మనోజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ గౌడ్, నరసింహ రెడ్డి, వంశీ, రాజేశ్వర్ రెడ్డి, మల్లేశం, ప్రశాంత్, లక్ష్మినారాయణ, సత్తయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, సాగర్, లచ్చన్న, తిరుపతి, మనోహార్, సురేష్, రమేష్ లు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పద్మశాలి టౌన్ కమిటి

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి టౌన్ కమిటి ఆధ్వర్యంలో బిసి కాలనీలో నివాసం ఉంటున్న చేరాల సిద్ధయ్య కుటుంబానికి ఆర్థిక



సాయం అందించారు. సిద్ధయ్య అనే చేనేత కార్మికుడు మూడేళ్ళుగా రూ. 40వేలు పొదుపు చేశాడు. బ్యాంక్ నుండి విత్ డ్రా చేసి ఇంటికి తిరిగి వస్తుండగా దొంగలు దానిని దొంగలించాడు. సిద్ధయ్య దీనస్థితికి చూసి చలించిన కమిటి పద్మశాలి కులస్థుల సహకారంతో రూ. 10వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమంలో బొప్ప శివ శంకర్, పద్మశాలి మండల అధ్యక్షుడు పులికంటి రాజేందర్, పద్మశాలి పట్టణ కార్యదర్శి మెండు రమేష్, పులికంటి ప్రభాకర్, వెల్ది రాము, ఆడెపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పశు గణన పోస్టర్ ఆవిష్కరణ

*మెట్‌పల్లి, ప్రభాతవార్త:*

మెట్‌పల్లి మండంలోని చింతలపేట గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేసి, 21వ పశుగణన గోడ పత్రికను అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్ భోనగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 2025 వరకు జరిగే పశుగణన కార్యక్రమంలో పశుగణరంగ పథకాల రూపకల్పనకు సహకరించాలని ఆయన కోరారు. అలాగే 3 నెలల పైబడిన దూడలు, గేదెలు, ఆవులు, ఎద్దులకు టీకా తప్పకుండా వేయించాలని, టీకా వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భస్రావం జరగవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ మనీషా పటేల్, అసిస్టెంట్ రమ, రమణయ్య, సబ్ ఆర్డినేట్ చిరంజన్, మోహన్,దిలీప్, పాడి రైతులు పాల్గొన్నారు.



# బీర్‌పూర్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన





**పాఠశాల ఆకస్మిక తనిఖీ,రోళ్లవాగు ప్రాజెక్టు సందర్శన**
**ముంపుగురయ్యే ప్రాంతాల పరిశీలన**
**రోళ్లవాగు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశం**

**బీర్‌పూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్,రోళ్లవాగు ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఆర్డీవో శ్రీనివాస్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు వివరాలను నిర్మాణం పనులను,ప్రాజెక్టు సామార్థ్యత 0.250 టిఎంసి నుండి సున్నా పాయింట్ 0.949 టిఎంసి పెంచడం వలన మునుగే అటవి భూములకు బదులుగా ఇచ్చే ప్రభుత్వం గురించి అటవి అనుమతుల ప్రక్రియ గురించి నీటి పారుదల శాఖ,అటవి శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని,ముంపుకు గురవుతున్న చెట్ల లెక్కింపు పనులను పరిశీలించారు.అలాగే జిల్లా పరిషత్ హైస్కూల్‌ను పర్యటించి విద్యార్థుల స్థితిగదులను,వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,పదవ తరగతి విద్యార్థులకు 100 శాతం ఉత్తీర్ణత వచ్చే విధంగా ఉపాద్యాయులు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, తహశీల్దార్ ముంతాజ్ బుద్దీన్,గిరిదావర్ శ్రీనివాస్,డిఈఈ చక్రునాయక్,ఫారెస్ట్ రేంజ్ అధికారి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**- మల్కాజ్‌గిరి ఎంపికి క్రాంతికుమార్ విజ్ఞప్తి**



**మంథని - ప్రభాతవార్త:** త్వరలో జరుగబోయే బిసి వర్గీకరణలో ముదిరాజ్ కులాన్ని బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే విధంగా ముదిరాజ్ మహాసభనుఏర్పాటు చేసి తీర్మాణం చేసేవిధంగా కృషిచేయాలని పెద్దపల్లి జిల్లా ముదిరాజ్ యువత అధ్యక్షుడు పోతరవేణి క్రాంతికుమార్ మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎంపి నివాసంలో ఆయన ఎంపి రాజేందర్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ముదిరాజ్‌లు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. దీనిపైన స్పందించిన ఎంపి రాజేందర్ త్వరలో ముదిరాజ్ మహసభ బారీ ఎత్తున ఏర్పాటుచేసే విషయంపై అదే విధంగా ప్రభుత్వంపైన ఒత్తిడి పెంచే విధంగా కృషి చేయటానికి ముదిరాజ్‌లందరు సిద్దంగా ఉండాలని ఎంపి కోరినట్లు క్రాంతి కుమార్ తెలిపారు.

# అమ్మ ఆరోగ్యమే.. కుటుంబ ఆరోగ్యం





**- అమ్మ విద్యావంతురాలైతే.. ఆ ఇల్లు చదువుల తల్లి ఓడి అవుతుంది**
**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** సృష్టిలో అమ్మ అత్యంత పవిత్రమైన పరమపదార్థం.. అమ్మ ఆరోగ్యంగా ఉంటేనే, ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది. అమ్మ విద్యావంతురాలైతే, ఆ కుటుంబం మొత్తం చదువుల తల్లి ఒడిలా మారిపోతుంది. ప్రతి కుటుంబంలో అమ్మ ఆరోగ్యాన్ని మనమంత కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని వెంక్రటావ్‌పల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రంలో, మహిళల ఆరోగ్య రక్షణ పోషకాహార లోపం భారినపడకుండా ప్రతి వారం నిర్వహించే శుక్రవారం సభకు కలెక్టర్ పమేలా సత్పతి శ్రీకారం చుట్టారు. ప్రతి శుక్రవారం మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల్లో పోషకాహార లోపంపై అవగాహన కల్పించేందుకు, ఆంగన్వాడీ కేంద్రాలలో సభలు తప్పనసరిగా నిర్వహించాలని ఆమె ఆధేశించారు. ఈ సమావేశాల్లో పోషకాహార లోపం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలపై అవగాహన ప్రతి కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. కుటుంబంలో అమ్మ ఆరోగ్యంగా ఉంటే.. అందరి ఆరోగ్యాలు బాగుంటాయని, ఆ కుటుంబంలో అమ్మ విద్యావంతురాలైతే.. కుటుంబంలో చదువు యొక్క ప్రాముఖ్యత అందరిపైన పడుతుందని, అందుకే అమ్మ ఇంటికి దీపం లాంటిదని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు చిన్నారులకు కలక్టర్ పమేలా సత్పతి తన చేతుల మీదుగా అక్షరభ్యాసం చేయించారు. ప్రతి మహిళ మొదట తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం క్రింద ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని, ప్రతి మహిళ మూడు నెలలకొసారి వెళ్లి వైద్య పరీక్షలు చేసుకోవాలని కలెక్టర్ మహిళలందరికి సూచించారు. ఇవే పరీక్షలు ప్రైవేట్ ఆసుపత్రులలో చేయించుకుంటే సుమారు 40వేల రూపాయలకు పైన ఖర్చు అవుతుందని ఆమె గుర్తు చేసారు. మనకు వచ్చే వ్యాధులను ముందే గుర్తించి, జాగ్రత్త పడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రిప్రైమరీ స్కూళ్లుగా అప్‌గ్రేడ్ చేసి, టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. 5ఏళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు విధిగా తల్లిదండ్రులు పంపించాలని ఆమె సూచించారు. ఇటీవల కాలంలో భృణహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని, అలా చేయడం పాపం అన్నారు. కడుపులో ఉన్న బిడ్డ ఆడపిల్ల అని తెలిస్తే.. బయట ప్రపంచం చూడనివ్వడంలేదని, కొంత మంది ఇలాంటి అఘాయిత్యాలకు ఒడిగడుతున్నారని పమేలా సత్పతి ఆవేదన వ్యక్తం చేసారు. ఆడపిల్ల అయిన, మగపిల్లవాడైన ఒకేలా చూడాలని, భృణహత్యలు జరగకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆమె మీడియాకు విజ్ఞప్తి చేసారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ఇంట్లో మహిళ ఆరోగ్యం ఉండి, విద్యావంతురాలైతే.. ఆ కుటుంబంలో అన్ని విధాల బాగుపడుతుందని, కుటుంబం బాగుంటేనే.. ఊరు, తద్వారా సమాజం బాగుపడుతుందన్నారు. మహిళలు తప్పనిసరిగా స్వయ సహాయక సంఘాలలో సభ్యులుగా చేరి, ఆర్థిక ప్రగతి సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి చిన్నారులకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసిల్దార్ కనకయ్య, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరెంటు కోతలు.. విద్యుత్ చార్జీల భారం

**- పేద మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరిచేందుకు ప్రభుత్వం ప్రయత్నం**
**- స్థానిక ఎమ్మెల్యే మాజి మంత్రి కేటీఆర్**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో కరెంటు కోతలు పెడుతూ భారిగా విద్యుత్ చార్జిలు పెంచి పెద మద్య తరగతి కుటుంబాల ను కాంగ్రెస్ ప్రభుత్వం నడ్డి విరుస్తుందని స్థానిక ఎమ్మెల్యే మాజి మంత్రి కేటిఆర్ అన్నారు. శుక్రవారం సెస్ విద్యుత్ బహిరంగ విచారణ కార్యక్రమంలో మాజి మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో 24గంటల ఉచిత విద్యుత్ గత ప్రభుత్వంలో కేసిఆర్ నాయకత్వంలో అందించడం జరిగిందని విద్యుత్ చార్జిలు పైస కూడా పెంచలేదని అన్నారు.విద్యుత్ సంస్కరణలో కేసిఆర్ హాయంలో స్వర్ణయుగం అని అన్నారు. ప్రజల మీద భారం మోపి సంపద పెంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. అదనపు అదాయం కొసం 18వేల కోట్ల భారం ప్రజల మీద మోపాలని చేస్తుందని అన్నారు.ఒకే కెటగిరిలో అందరిని తీసుకురావడం దురదృష్టకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం మామీద ఒత్తిడి తెచ్చిన మోటర్లకి మీటర్లు పెట్టలేదని అన్నారు. డిస్కంలతో పొల్చితే మా సెస్ వంద రెట్లు మెరుగు అయిందని అన్నారు.కరెంటు సమస్య తెలంగాణ మలి దశ ఉద్యమం నడిచిందని అన్నారు. విద్యుత్ చార్జిలు పెంచి సామాన్యులకు భారం ప్రభుత్వం చేయవద్దని అన్నారు. రైతులకు 5నుండి 7.5 ఎస్పిల వరకు సబ్సిడి అందించాలని అన్నారు. సిరిసిల్ల నేతన్న ల పరిస్థితి బాగలేదని అన్నారు. గతంలో నేత కార్మికుల హత్యలు పది సంవత్సర క్రితం ఉండే మళ్లి పది నెలల నుండి పది మంది అత్మహత్యలు చేసుకోవడం భాదకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు వినియోగదారులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** మండలంలో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ రామగుండం మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మీ సేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికేట్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సకాలంలో వాటిని జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ ఆక్ట్ రికవరీ ఫైల్స్ సమీ క్షించిన అదనపు కలెక్టర్ వాటిపై తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్, సంబంధిత అధికారు లు తదితరులున్నారు.



# అందరి మనిషి జీవన్‌రెడ్డి

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ వాదీ**
**- జీవన్ నీవు ఒంటరి కాదు,మీ వెంట నేనున్నా - జీవన్‌రెడ్డికి మద్దతుగా జగ్గారెడ్డి ప్రకటన**
**- జీవన్‌రెడ్డిని కలిసిన మధుయాష్కీ గౌడ్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి నిజమైన కాంగ్రెస్ వాదీ అని కాంగ్రెస్ సీనియర్ నేత,సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు.40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారని కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు జీవన్‌రెడ్డి అండగా నిలిచారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మద్దతుగా జగ్గారెడ్డి శుక్రవారం ప్రకటన చేశారు.కాంగ్రెస్‌పార్టీలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదన్నారు.జీవన్‌రెడ్డి ఆవేదన చూసి బాధనిపించిందని,జగిత్యాలలో ఏం జరుగుతుందో నాకు అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు.జీవన్‌రెడ్డికి అవసరమైనప్పుడు అండగా నేను ఉంటానని స్పష్టం చేశారు.జీవన్‌రెడ్డి కాంగ్రెస్ వాదీ అని చెబుతూ ఆయన జీవితమంతా కష్టాలేనని పేర్కొన్నారు.జీవన్‌రెడ్డి ఎప్పుడూ జనాల్లో ఉంటారు,ఈ వయస్సు లో జీవన్‌రెడ్డి ఆవేదన చూసి మనసు కలుక్కుమందని జగ్గారెడ్డి బాధపడ్డారు.జీవన్‌రెడ్డి ఒంటరి అనుకోవద్దు,మీ వెంట నేనుంటానని ఆయన భరోసా ఇచ్చారు.జీవన్‌రెడ్డి సమస్యకు పరిష్కారం చూపించాలని అదిష్టానానికి సూచించారు.నిత్యం జనం మద్య ఉండే జీవన్‌రెడ్డిని జగిత్యాలలో,సంగారెడ్డిలో నన్ను ప్రజలు ఎందుకు ఓడగొట్టారో అర్థం కావడం లేదని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీని కానీ,కాంగ్రెస్ నాయకత్వాన్ని తప్పుపట్టడం లేదని వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన మధుయాష్కీ.....** నిజాంబాద్ మాజీ ఎంపి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మధుయాష్కీగౌడ్ శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి మాజీ ఎంపిటిసి మారు గంగారెడ్డి హత్య గురించి అడిగి తెలుసుకున్నారు.జీవన్‌రెడ్డి అభ్యంతరాలను కాంగ్రెస్ అదిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

